అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :171 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 22 - డిసెంబర్ - 2025


## జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై హైకోర్టు వ్యాఖ్యలు



వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల కొట్టివేత

ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పిన హైకోర్టు

డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర?యం

ఢిల్లి : జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టులో విచారణ జరిగింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర?యం తీసుకుంది. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం తెలిపింది. మిగతా..2లో

## కళలను ప్రోత్సహించడమే లక్ష్యం - జనవరిలో 'ఆవకాయ్' ఉత్సవాలు



క ృషా? నదీ తీరంలో "ఆవకాయ్" పేరుతో ఉత్సవాలు

సాంస్కృతిక, సినీ వైభవాన్నితెలిపేలా కార్యక్రమాలు – సినీ పరిశ్రమ సమస్యలపై చర్యలు తీసుకుంటామన్న మంత్రి – ఉగాది నాటికి నంది అవార్డులు అందిస్తామని స్పష్టం

అమరావతి : రాజధాని అమరావతి బ్రాండింగ్?ను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడం సహా తెలుగు సినిమా సాహిత్యం, కళల ప్రదర్శనను ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. జనవరి 8 నుంచి 10వ తేదీ వరకు అమరావతిలో ఆవకాయ్ పేరిట ఉత్సవం నిర్వహించాలని నిర?యించింది. విజయవాడలోని క ృషా?నదీ తీరం మిగతా..2లో

## అదానీ, అంబానీల కోసమే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారు



- జీ రామ్ జీ చట్టాన్ని తీసుకురావడంపై సీతక్క ఫైర్
- గాంధీ పేరు తీసేసి ఆయనను మరోసారి హత్య చేశారన్న సీతక్క
- పథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానం చేస్తామని వెల్లడి

హైదరాబాద్: జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడంపై మిగతా..2లో

## అసెంబ్లీ సమావేశాలపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ

పాలమూరు రంగారెడ్డి విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను బలంగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.



హైదరాబాద్, డిసెంబరు 22 : పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంత ృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో ఇవాళ(సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర?యిందామని పేర్కొన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో క ృషా?, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## అమరావతిలో కొత్త ప్రాజెక్టులు.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్ష్యంలో సోమవారం సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.



అమరావతి, డిసెంబరు 22 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్ష్యంలో ఇవాళ(సోమవారం) సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా..2లో

## సామాన్యులను దోచుకునే ఏ అవకాశాన్ని మోదీ ప్రభుత్వం వదలడం లేదు



- ప్రయాణికుల భద్రత గాలికి
- కవచ్ అమలు నామమాత్రం
- చార్జీల పెంపుపై కాంగ్రెస్ అధ్యక్షుడి తీవ్ర ధ్వజం

ఢిల్లి : రైల్వే చార్జీలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యంపై కాంగ్రెస్ అధ్యక్షుడు

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు మరోసారి నోటీసులు

- ట్రయల్ కోర్టు తీర్పును సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన
- స్పందించాలంటూ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు
- మార్చి 12 నాటికి వాయిదా



ఢిల్లి : నేషనల్ హెరాల్డ్? కేసులో ట్రయల్? కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్?పై స్పందించాలని కాంగ్రెస్? అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. డిసెంబర్ 16న ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుపై స్టే కోరుతూ దాఖలు చేసిన పిటిషన్?పై జస్టిస్? రవీంద్ర దూదేజా నోటీసులు జారీ చేశారు. కాగా, ఈ పిటిషన్? తదుపరి విచారణను 2026 మార్చి 12 నాటికి వాయిదా వేసింది ఢిల్లీ హైకోర్టు . తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించగా, గాంధీ తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, చీమా హాజరయ్యారు.

**చట్టప్రకారం పరిగణనలోకి తీసుకోవడం కుదరదని ట్రయల్ కోర్టు తీర్పు** మిగతా..2లో

## భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- ఇండియా– న్యూజిలాండ్ మధ్య ట్రేడ్ డీల్
- న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో ఫోన్‌లో సంభాషించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ
- ఈ మేరకు ఇరుదేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



ఢిల్లి : భారత్–న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్?తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. ఈ క్రమంలో ఇరుదేశాల నాయకులు సంయుక్తంగా భారత్– న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల మధ్య ఎక్కువ వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణ,

## మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తున్నారు



- చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారన్న అనిత
- నేర ప్రవ ృత్తిని పెంపొందిస్తున్నారని మండిపాటు
- వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీకి ప్రజలు బుద్ధి చెబుతారని వ్యాఖ్య

## కేసీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు..

### ఉత్తమ్ స్ట్రాంగ్ వార్నింగ్

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.
- కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు.



పెద్దపల్లి జిల్లా, డిసెంబరు22 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. మిగతా..2లో

## హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది... ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము



- ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది
- హైదరాబాద్ పర్యటన ముగించుకుని సోమవారం ఢిల్లీకి తిరుగుపయనం
- హకీంపేట ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి
- పర్యటనలో భాగంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి

హైదరాబాద్:హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. ఈ సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి తిరుగుప యనమయ్యారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిషు? దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తున్నారు

వైసీపీ బాధ్యతారహితమైన ప్రతిపక్షంగా తయారైందని మండిపడ్డారు. చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని విమర్శించారు. మేక తలలు నరికి, రక్తాభిషేకాలు చేయిస్తూ వారిలో నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని దుయ్యబట్టారు. రౌడీ మూకలను కంట్రోల్ చేయడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసులకు సవాలుగా మారిందని అన్నారు. వైద్య కళాశాలల పీపీపీ విధానంలో భాగస్వాములైన వారిని అరెస్ట్ చేస్తామని జగన్ వార్నింగ్ ఇవ్వడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లోనే వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని, వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రాన్ని గంజాయి రహితంగా మార్చేందుకు ఈగల్ టీమ్ ను ఏర్పాటు చేశామని అనిత చెప్పారు. గంజాయి సాగును జీరోకు తీసుకొచ్చామని తెలిపారు. గంజాయి రవాణా చేసేవారిని పట్టుకుని కేసులు పెడుతున్నామని చెప్పారు. వైసీపీ నాయకులపై తాము కక్ష పెట్టుకోలేదని... కక్షసాధింపులకు పాల్పడితే వైసీపీ నాయకులు రోడ్లపై తిరుగుతారా? అని ప్రశ్నించారు.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై హైకోర్టు వ్యాఖ్యలు

అయితే ఆ నివేదికను బహిర్గతం చేయలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇటీవల కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటి వరకు అందిన 3,100 అభ్యంతరాలను పరిష్కరిస్తున్నామని ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది.

## అమరావతిలో కొత్త ప్రాజెక్టులు..
## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల టెండర్లను పిలిచే అంశంపై అథారిటీ సమావేశంలో చర్చించారు. రాజధానిలో అఖిలభారత సర్వీసు అధికారుల నివాసాలు, న్యాయమూర్తుల నివాసాల వద్ద అదనపు నిర్మాణాలపైనా సమీక్షించనున్నారు సీఆర్డీఏ అథారిటీ. ఏపీసీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుపై సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో మాట్లాడారు. రాజధానిలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖకు చెందిన యోగా, నేచురోపతి సెంటర్ నిర్మాణంతో పాటు పలు భూ కేటాయింపులకు సంబంధించి మంత్రుల ఉపసంఘం తీసుకున్న నిర?యాలపై చర్చించారు. అమరావతిలో పంపింగ్ స్టేషన్లు, జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలోనే జరీబు- మెట్ట భూముల వర్గీకరణపై రాష్ట్ర స్థాయి కమిటీని నియమించే అంశంపై నిర?యం తీసుకోనుంది అథారిటీ సమావేశం. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కళలను ప్రోత్సహించడమే లక్ష్యం
## జనవరిలో 'ఆవకాయ్' ఉత్సవాలు

పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో ఉత్సవాలను నిర్వహించాలని నిర?యించింది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో అమరావతి ప్రాంతంలో ఆవకాయ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కళల ప్రదర్శన సహా సినిమా, సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్యం, థియేటర్, సాంస్కృతిక సంభాషణలతో ప్రోత్సహించేందుకు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

### ఉగాది నాటికి నంది అవార్డులు: మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి ఆవకాయ్ ఉత్సవాలు టీమ్ వర్క్స్ ఆర్ట్స్ భాగస్వామ్యంతో రాష్ట్ర టూరిజం అసోషియేషన్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో పోస్టర్?ను మంత్రి కందుల దుర్గేశ్ ఆవిష్కరించారు. పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి అజైయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి పాల్గొన్నారు. ఆంధ్రుల సాంస్కృతికి వైభవాన్ని నిలబెట్టడం, కళలను ప్రోత్సహించడం కోసం అమరావతి ఆవకాయ్ ఉత్సవాలు ఏటా నిర్వహిస్తామన్నారు. నాటి కళలను ప్రోత్సహించడమే లక్ష్యం: పద్యం, సాహిత్యం, నృత్యం, గానం, సినిమా తదితర విభాగాల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కళల గొప్పదనాన్ని తెలియజేయడం, వినూత్న విధానాలు అవలంభించడం కోసం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉచిత ఎంట్రీ ఉంటుందని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మంత్రి కోరారు. కళాసాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టుకోవడం, భావితరాలకు అందించడమే లక్ష్యంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జానపదాలు, తోలు బొమ్మలాటలు, బుర్రకథలు లాంటి కళలు కనుమరుగు అవుతున్నాయనీ, అంతరిస్తున్న పాతకాలపు నాటి కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ తరహా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నంది అవార్డులు ఇస్తాం: సినీ నటీనటులను ప్రోత్సహించేందుకు నంది అవార్డులను ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?కు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని దుర్గేశ్ వెల్లడించారు. ఏ విధానం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర?యం తీసుకోవాలని నిర్మాతలకు సూచించానని దుర్గేశ్ వివరించారు. తదుపరి సమావేశంలోనూ నంది అవార్డుల విషయంపై ఓ స్పష్టత వస్తుందని మంత్రి దుర్గేశ్ తెలిపారు. ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి దుర్గేశ్ అన్నారు. దీనికి సంబంధించి డ్రాఫ్ట్ పాలసీ రూపొందిస్తున్నాం. సినీ నిర్మాతల ప్రతిపాదనలనూ జోడించి, అందరితో పాటు చర్చించిన అనంతరం దీనిని తీసుకొస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని కొనియాడారు. సినీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్దఎత్తున ముందుకొచ్చేలా పాలసీలో పలు రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తామని మంత్రి తెలిపారు. సినీ పరిశ్రమ సంబంధించి ఏ విధమైన సాయాన్ని కోరుకుంటున్నారో ప్రతిపాదనలు తీసుకురావాలని నిర్మాతలను కోరామని అన్నారు. ప్రతిపాదనలతో సమగ్ర అధ్యయనం చేసి సీఎంతో చర్చించి సరికొత్త పాలసీని ప్రకటిస్తామని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి నిర్మాతలు ముందుకు రావాలని మంత్రి దుర్గేశ్ కోరారు. ఇందుకోసం ఏపీలో అపార అవకాశాలున్నాయని చెప్పారు. స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు అంశంలో ప్రొడ్యూసర్లు ముందుకొస్తే ప్రభుత్వ సహకారాన్ని అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ అంశంపై త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి నిర?యం తీసుకుంటామని వివరించారు.

## అదానీ, అంబానీల కోసమే
## ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారు

విపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా తెలంగాణ మంత్రి సీతక్క ఈ అంశంపై మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టానికి కేంద్రం మహాత్మా గాంధీ పేరును తీసేసి, ఆయనను మరోసారి హత్య చేసిందని అన్నారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అదానీ, అంబానీల మైనింగ్ తవ్వకాలకు కూలీలను సరఫరా చేసేందుకే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని సీతక్క మండిపడ్డారు. ఈ చట్టాన్ని రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ నెల 27 లేదా 28 తేదీలో ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించేందుకు, వలసలను అరికట్టేందుకు గత యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే... ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి ఉరి వేసిందని దుయ్యబట్టారు.

## ఈసీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు

రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పనిచేయకుండా అడ్డుకోవడమే ఈసీ లక్ష్యమన్న బంగాల్ సీఎం- ఎస్ఐఆర్ ప్రక్రియలో గ్రాస్ ఎర్రర్స్ ఉన్నాయన్న మమత

ఎన్నికల కమిషన్ (ఈసీ) చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సాధారణంగా రెండేళ్లు పట్టే ప్రక్రియను కేవలం రెండు నెలల్లోనే పూర్తిచేయాలని తొందర పెట్టడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా పనిచేయకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా ఈసీ ఈ విధంగా వ్యవహరిస్తోందని మమతా వ్యాఖ్యానించారు. కోల్?కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో టీఎంసీ బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో మాట్లాడిన మమతా బెనర్జీ, ఎస్ఐఆర్ పేరుతో ఓ పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ ఆదేశాల ప్రకారమే ఈసీ పనిచేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియలో గ్రాస్ ఎర్రర్స్ ఉన్నాయని ఆమె అన్నారు.

1.5 కోట్ల ఓటర్ల పేర్లు తొలగించే యత్నం?

బీజేపీ లక్ష్యం పశ్చిమ బెంగాల్‌లో దాదాపు 1.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడమేనని మమతా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నమని విమర్శించారు. ఓటు హక్కును లాక్కోవడం అంటే ప్రజల స్వరం నొక్కివేయడమేనని ఆమె అన్నారు. అసోంలో ఎన్నికలు ఉన్నప్పటికీ అక్కడ ఎందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించలేదని మమతా ప్రశ్నించారు. ఎన్నికలు జరిగే అసోంలో ఎస్ఐఆర్ అవసరం లేదంటారా? మరి బంగాల్?లో మాత్రమే ఎందుకు తొందర? అని ఈసీ తీరుపై ఆమె అనుమానం వ్యక్తం చేశారు.

బయట నుంచి ప్రజలను తీసుకొస్తున్నారా?

బీజేపీ రాష్ట్రంలోకి బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని మమతా ఆరోపించారు. "నిన్న బర్ద్వాన్‌లో బీహార్ రిజిస్ట్రేషన్ ఉన్న 50 మోటార్ బైకులు డెలివరీ అవుతుండటం నేను చూశాను. ఎన్నికల కోసం బయటి నుంచి జనాలను ఇక్కడికి తీసుకురావాలని చూస్తున్నారు" అని ఆమె అన్నారు. ఎస్ఐఆర్ విచారణల కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని వారిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం సరికాదని, వారు రెండో దశ ధృవీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని అన్నారు.

# సామాన్యులను దోచుకునే ఏ అవకాశాన్ని మోదీ ప్రభుత్వం వదలడం లేదు

మొదటి పేజి తరువాయి

మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం సామాన్య ప్రజలను దోచుకోవడానికి ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలడం లేదని ఆరోపించారు. భారతీయ రైల్వే ప్రస్తుతం నిర్లక్ష్యం, ఉదాసీనత, నకిలీ ప్రచారాలకు అడ్డాగా మారిందని ఎక్స్ వేదికగా ఆయన ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్‌కు కొద్ది రోజుల ముందు చార్జీలు పెంచడం దారుణమని, ఇది ఏడాదిలో రెండోసారి చేసిన పెంపు అని గుర్తు చేశారు. రైల్వేకు ప్రత్యేక బడ్జెట్ రద్దు చేసినప్పటి నుంచి జవాబుదారీతనం పూర్తిగా నశించిందని ఖర్గే విమర్శించారు.

### 'ప్రాణాలతో చెలగాటం'

రైల్వే భద్రతపైనా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. రైలు ప్రయాణం ఇప్పుడు సురక్షితం కాదని, అది ప్రాణాలతో చేసే జూదంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం, 2014 నుంచి 2023 మధ్య కాలంలో రైలు ప్రమాదాల్లో ఏకంగా 2.18 లక్షల మంది మరణించారని గుర్తు చేశారు. 'కవచ్' భద్రతా వ్యవస్థ గురించి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, కానీ ఆచరణలో అది శూన్యమని విమర్శించారు. ఐదేళ్లుగా ప్రచారం చేస్తున్నా, కేవలం 3 శాతం రూట్లలో, 1 శాతం రైళ్లలో మాత్రమే కవచ్ అందుబాటులో ఉందని తెలిపారు.



### 'ఉద్యోగాలు లేవు, అభివృద్ధి లేదు'

రైల్వేలో ఖాళీలు, అభివృద్ధి పనులపైనా ఖర్గే విమర్శలు గుప్పించారు. రైల్వేలో 3.16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. యువత శాశ్వత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం మాత్రం కాంట్రాక్టు నియామకాలను పెంచుతోందని ఆరోపించారు. 'అమృత్ భారత్' పథకం కింద 453 స్టేషన్లను అభివృద్ధి చేస్తామని చెప్పి, ఇప్పటివరకు కేవలం ఒక్క స్టేషన్‌ను మాత్రమే పూర్తి చేశారని ఎద్దేవా చేశారు. ఇది అభివృద్ధి పేరుతో జరుగుతున్న క్రూరమైన పరిహాసమని వ్యాఖ్యానించారు.

### వృద్ధుల జేబులకు చిల్లు

ఆర్థిక నిర్వహణపైనా ఖర్గే ప్రశ్నల వర్షం కురిపించారు. కాగ్ నివేదిక ప్రకారం రైల్వే రూ. 2,604 కోట్ల నష్టాల్లో ఉందని తెలిపారు. సీనియర్ సిటిజన్లకు రాయితీలు ఎత్తివేసి వృద్ధ ప్రయాణికుల నుంచి అదనంగా రూ. 8,913 కోట్లు వసూలు చేశారని మండిపడ్డారు. వందే భారత్ రైళ్లు గంటకు 160 కి.మీ వేగంతో వెళ్తాయని ప్రచారం చేసుకుంటున్నా, వాస్తవానికి సగటున 76 కి.మీ వేగంతోనే నడుస్తున్నాయని విమర్శించారు. రీల్స్ కోసం స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో పనితీరు లేదన్నారు.

### రైల్వే శాఖ వివరణ ఇదీ

మరోవైపు, చార్జీల పెంపుపై రైల్వే శాఖ ఆదివారం వివరణ ఇచ్చింది. పెరిగిన నిర్వహణ ఖర్చుల దృష్ట్యా చార్జీలను సవరించినట్లు తెలిపింది. డిసెంబర్ 26 నుంచి కొత్త చార్జీలు అమల్లోకి వస్తాయని చెప్పింది. సబర్బన్ సర్వీసులు, సీజన్ టికెట్లు, 215 కిలోమీటర్ల లోపు ప్రయాణించే ఆర్డినరీ తరగతి ప్రయాణికులకు ఎలాంటి పెంపు ఉండదు. 215 కి.మీ దాటితే ఆర్డినరీ తరగతిలో కిలోమీటరుకు ఒక పైసా పెరుగుతుంది. మెయిల్/ఎక్స్ ప్రెస్ నాన్-ఏసీ, ఏసీ తరగతుల్లో కిలోమీటరుకు రెండు పైసలు చొప్పున చార్జీలు పెంచారు. ఈ సవరణ ద్వారా రైల్వేకు అదనంగా రూ. 600 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా. ఉదాహరణకు 500 కిలోమీటర్ల నాన్-ఏసీ ప్రయాణానికి కేవలం రూ. 10 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

మొదటి పేజి తరువాయి

భాగస్వామ్య అవకాశాలకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని ఇరుదేశాధినేతలు అభిప్రాయపడ్డారు.

### తొమ్మిది నెల్లలోనే కుదిరిన ట్రేడ్ డీల్

2025 మార్చిలో న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ భారత పర్యటనకు వచ్చారు. ఆ సమయంలో భారత్-న్యూజిలాండ్ మధ్య వాణిజ్య చర్చలు ప్రారంభమయ్యాయి. అయితే 9 నెలల రికార్డు సమయంలోనే భారత్-న్యూజిలాండ్ మధ్య కుదిరింది. ఇది ఇరు దేశాల రాజకీయ సంకల్పాన్ని, వ్యూహాత్మక అవగాహనను ప్రతిబింబిస్తుందని కివీస్, భారత్ ప్రధానులు లక్సన్, నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. ఈ ట్రేడ్ డీల్ భారత్- న్యూజిలాండ్ మధ్య ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సరికొత్త ఆవిష్కరణలు, సప్లై చైన్ సిస్టమ్ సహకారానికి కొత్త ఊపునివ్వనుంది. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. వివిధ రంగాలలో రెండు దేశాల ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్ఎంఈలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తుంది.

### భారత్?లో కివీస్ భారీగా పెట్టుబడులు

ఇరుదేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత రాబోయే ఐదేళ్లలో ప్రస్తుత ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని ఇరు దేశాల నాయకులు నిర?యించారు. అలాగే న్యూజిలాండ్ రాబోయే 15 ఏళ్లలో భారత్ లో 20 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. క్రీడలు, విద్య, ప్రజా సంబంధాలు వంటి ద్వైపాక్షిక సహకార రంగాలలో సాధించిన పురోగతిని కూడా నాయకులు స్వాగతించారు.

### 'వరల్డ్?లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒకటి'

భారత్?తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కొనియాడారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్?లో మాట్లాడినట్లు వెల్లడించారు. "న్యూజిలాండ్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన తర్వాత నేను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ మాట్లాడాను. ఈ డీల్ ద్వారా భారత్ కు న్యూజిలాండ్ నుంచి ఎగుమతయ్యే 95 శాతం ఉత్పత్తులపై సుంకాలను ఇండియా తగ్గిస్తుంది లేదా తొలగిస్తుంది. రాబోయే రెండు దశాబ్దాలలో భారత్ కు న్యూజిలాండ్ ఎగుమతులు సంవత్సరానికి 1.1 బిలియన్ డాలర్లు నుంచి 1.3 బిలియన్ డాలర్లు వరకు పెరుగుతాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెరగడం వల్ల న్యూజిలాండ్ పౌరులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు, మెరుగైన వేతనాలు లభిస్తాయి" అని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ట్రేడ్ డీల్ రెండు దేశాల మధ్య బలమైన స్నేహాన్ని తెలియజేస్తుందని లక్సన్ అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్ లోని 140 కోట్ల మంది వినియోగదారులకు న్యూజిలాండ్ వ్యాపార సంస్థలు చేరువయ్యేందుకు ఈ ఒప్పందం గొప్ప అవకాశమని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. ఇలాంటి కొత్త వాణిజ్య ఒప్పందాలు దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి సహాయపడతాయని తెలిపారు. తద్వారా న్యూజిలాండ్ పౌరులు ప్రగతి పథంలో సాగవచ్చని వెల్లడించారు.

### విద్యార్థులకు గుడ్?న్యూస్



అలాగే భారతీయ విద్యార్థులకు న్యూజిలాండ్ గుడ్ న్యూస్ చెప్పింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమెటిక్స్ (%ూజువీ%) బ్యాచిలర్ గ్రాడ్యుయేట్లకు, మాస్టర్స్ గ్రాడ్యుయేట్లకు మూడేళ్ల వరకు, డాక్టరేట్ హోల్డర్లకు నాలుగు సంవత్సరాల వరకు పోస్ట్ స్టడీ వర్క్ వీసాలు లభించనున్నాయి. అదనంగా, కొత్త తాత్కాలిక ఉపాధి ప్రవేశ వీసా వచ్చింది. ఇది నైపుణ్యం కలిగిన వృత్తులలో ఉన్న 5,000 మంది భారతీయ నిపుణులు ఎప్పుడైనా మూడేళ్ల వరకు న్యూజిలాండ్ లో ఉండడానికి వీలు కల్పిస్తుంది. వీటిలో ఆయుష్ ప్రాక్టీషనర్లు, యోగా బోధకులు, భారతీయ చెఫ్ లు, మ్యూజిక్ టీచర్స్ వంటి భారతీయ ఐకానిక్ వృత్తులు, అలాగే ఐటీ, ఇంజినీరింగ్, ఆరోగ్య సంరక్షణ, విద్య, నిర్మాణం వంటి రంగాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో పలు దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను చేసుకుంటూ దూసుకెళ్తోంది. కొద్ది రోజుల క్రితం ఒమన్ కు పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ, ఆ దేశంతో ట్రేడ్ డీల్ ను కుదుర్చుకున్నారు. అంతకుముందు యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, మారిషస్ వంటి దేశాలతోనూ ఒప్పందాలు కుదిరాయి. ఈ క్రమంలో భారత్ వేగంగా విశ్వసనీయమైన ప్రపంచ వాణిజ్య కేంద్రంగా మారుతోంది.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు మరోసారి నోటీసులు

మొదటి పేజి తరువాయి

అంతకుముందు నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. మనీలాండరింగ్ యాక్ట్ కింద ఈడీ దాఖలు చేసిన ఫిర్యాదును కొనసాగించలేమని కోర్టు అభిప్రాయపడింది. ప్రైవేటు వ్యక్తి చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు జరిపి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసినట్లు ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే అన్నారు. చట్టప్రకారం దీనిని పరిగణనలోకి తీసుకోవడం కుదరదని స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే దిల్లీ ఆర్థిక నేరాల విభాగం ఎఫ్?ఐఆర్ నమోదు చేసిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, అలాంటప్పుడు ఈడీ ఛార్జ్‌షీట్ ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటు చర్యే అవుతుందన్నారు.

### ఏంటీ కేసు?

1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక నేషనల్ హెరాల్డ్?లో అవకతవకలు జరిగాయంటూ 2012లో బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి పిటిషన్?ను దాఖలు చేశారు. ఆ తర్వాత ఈ నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ూజీూ%) సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ తేల్చింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ ఏజెఎల్? సంస్థకు



చెందిన రూ.2000 విలువైన స్థలాలను కేవలం రూ.50 లక్షలకే దక్కించుకున్నట్లు అభియోగాలు మోపింది. వైఐఎల్?లో రాహుల్?కు 38శాతం, సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమని ఈడీ ప్రధానంగా ఆరోపిస్తోంది.

### 2021 నుంచి సాగుతున్న ఈడీ దర్యాప్తు

దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ 2021 నుంచి అధికారికంగా దర్యాప్తును ప్రారంభించింది. 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. వారితో పాటు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియన్ అనే ఒక ప్రైవేటు కంపెనీ కుట్రకు, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. కాగా మోతీలాల్ వోరా 2020లో, ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మరణించారు.

### హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది... ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృషా?రావు, డీజీపీ బి. శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబర్ 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోమ్' విందును ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ సమయంలో రాష్ట్రపతి నిలయం నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. 1860లో నిర్మించిన ఈ భవనం, 1948లో హైదరాబాద్ భారత్‌లో విలీనమైన తర్వాత రాష్ట్రపతి విడిది కేంద్రంగా మారింది.

# కేసీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు.. ఉత్తమ్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇవాళ(సోమవారం)పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

హరీశ్‌రావు పేరు మార్చుకో..

'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృషా? జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారు' అని మంత్రి ఉత్తమ్



కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

ఎస్ఎల్‌బీసీ ఎందుకు పూర్తి చేయలేదు..

'పాలమూరు, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు. కేసీఆర్, హరీశ్‌రావు బరితెగించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ అప్పులు తీర్చడానికి మా ప్రభుత్వం ఏడాదికి రూ.16 వేల కోట్లు కడుతుంది. కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. సిగ్గులేకుండా మళ్లీ ఇప్పుడు కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతున్నారు. 45 టీఎంసీల లేఖ కొత్తది కాదు... బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న దానినే మేము లేఖలో రాశాం. 90 టీఎంసీలను గతంలో కేసీఆరే డివైడ్ చేసి 45టీఎంసీలుగా చేశారు. పాలమూరుకు ఇప్పటికీ పూర్తిగా పర్యావరణ అనుమతులు రాలేదు. పదేళ్ల పాటు పాలమూరు పూర్తి చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసింది కేసీఆరే. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90శాతం పనులు పూర్తి అయితే... ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఎందుకు ఇవ్వలేదు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

## పులిగిల్ల గ్రామ ప్రాథమికోన్నత

# పాఠశాలలో గణిత దినోత్సవం



**అక్షర విజేత/ హన్మకొండ-పులిగిల్ల :** ప్రపంచ ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతిని డిసెంబర్ 22న పురస్కరించుకొని పులిగిల్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి అధ్యక్షత వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పద్మ ,కవిత ,ప్రదీప్ ,రాజేష్, నిరోషా అంగన్వాడి టీచర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీనివాస రామానుజన్ గణిత రంగానికి చేసిన విశిష్ట సేవలను విద్యార్థులకు సరళంగా వివరించారు. గణితంపై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత క్విజ్ పోటీలు, చిన్న గణిత సమస్యల పరిష్కార కార్యక్రమాలు నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ గణితం మన రోజువారీ జీవితంలో ఎంతో అవసరమని, భయపడాల్సిన విషయం కాదని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీనివాస్ రామానుజన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని గణితాన్ని ప్రేమించాలని విద్యార్థులకు సూచించారు. క్విజ్ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు.

# నూతన సర్పంచిని సన్మానించిన గ్రామ ఎలక్షన్ ఇన్చార్జులు



**అక్షర విజేత: హన్మకొండ/నార్లపూర్ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం నార్లపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు మెంబర్లు సోమవారం రోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆయన సర్పంచ్, ఉప సర్పంచ్ల ను శాలువాతో సత్కారించి వారికి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో నార్లపూర్ గ్రామ ఎలక్షన్ ఇంచార్జిలు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ కుమార్,పరకాల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్,ఒంటేరు వరుణ్ తదితురులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచిని ఘనంగా సన్మానించిన మడికొండ బ్రదర్స్



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల మండలం మల్లక్క పేట గ్రామ పంచాయతీ నూతన సర్పంచిగా స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య దీవెనలతో గెలుపొందిన శ్రీమతి. దొమ్మాటి కవిత మధు సోమవారం రోజు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ బ్రదర్స్ ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, డాక్టర్ మడికొండ శ్రీను, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ బొజ్జం రమేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, నాయకులు ఉప్పు రఘు నారాయణ, సంగెమ్ బ్రహ్మ చారి, రామరాజు, వరికాడి యుగేందర్, మోతే రవి, మడికొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వారి మినిస్ట్రీస్ లో మినీ క్రిస్మస్ వేడుకలు





**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణము ఒకటో వార్డు లో యేసు స్వస్థత కల్వారి మినిస్ట్రీస్ లో మినీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక మున్సిపల్ 1వ వార్డు మాజీ కౌన్సిల్ మడికొండ. సంపత్ కుమార్ హాజరైనారు. అనంతరము ఆయన కేక్ కట్ చేసి, సంఘములో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వీట్లు పంచి మినీ క్రిస్మస్ శుభాలు తెలియజేసినారు. సంఘము నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న సండే స్కూల్ పిల్లలకి అయన బహుమతులు అందజేసినారు. ఈ సదర్భంగా మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించడానికి ఏసుప్రభు జన్మించాడని, ప్రతి ఒక్కరూ క్రీస్తును పోలి జీవించాలని ఆయన అన్నారు. ఈ సృష్టిలో దేవున్ని ఆరాధించుట కంటే ముఖ్యమైనది ఏదీ లేదని ఆయన అన్నారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ లోని వాక్యానుసారంగా ప్రతి ఒక్కరు జీవించాలని ఆయన అన్నారు. బైబిల్ ద్వారానే దేవుని ప్రేమను, క్షమా గుణం తెలుసుకోగలుగుతున్నామని, క్రీస్తును కలిగి జీవించాలని ముఖ్యఅతిథిగా హాజరైన మడికొండ సంపత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి ఓ. వినోద్ కుమార్ తోపాటు పలువురు పాస్టర్లు సామ్యూల్, ఈ. మోజెస్, సదానందం, ఏం. పవన్ కుమార్, యూత్ ఎం. మహేష్, ఎం. సురేష్, ఎం. నరేష్, ఎం . జీవన్ కుమార్, ఎం. రాజు, సంఘ సభ్యులు సండే స్కూల్ పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దానంపల్లిగ్రామసచివాలయంలో సర్పంచ్

# ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల పరిదిలోని దానంపల్లి గ్రామ సచివాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి నరేందర్,ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి కట్ట శంకర్,ఉప సర్పంచ్ నర్వ సంగయ్య,వార్డ్ సభ్యులను అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కట్టా శంకర్ మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఎటువంటి భేద భావాలు చూపకుండా అందరితో మమేకమై గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు.అనంతరం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జాతర్ల గ్రామపంచాయతీలో నూతన సర్పంచ్

# ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారం





**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామపంచాయతీలో ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం ప్రజల సమక్షంలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పని చేస్తామని ప్రమాణం చేశారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పంచాయతీ సెక్రటరీ స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ, జాతర్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్, పాఠశాలల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ కూడా గ్రామ సమస్యలను సమిష్టిగా పరిష్కరిస్తామని, ప్రజలతో కలిసి పాలన సాగిస్తామని పేర్కొన్నారు. వార్డ్ సభ్యులు మాట్లాడుతూ, తమ తమ వార్డుల్లోని సమస్యలను పంచాయతీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్‌కు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

# నారాయణపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన హరి పుష్పలత, అశోక్



**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నారాయణపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన హరి పుష్పలత, అశోక్ మరియు ఉప సర్పంచ్ మరియు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ హరి పుష్పలత, అశోక్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొని నూతన పాలక మండలికి అభినందనలు తెలిపారు.

# పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా జంగం రేణుక శ్రీనివాస్ ప్రమాణస్వీకారం

### ఉప సర్పంచ్ ఎర్ర రాజా గౌడ్



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా జంగం రేణుక శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ పంచాయితీ కార్యాలయం లో ప్రమాణస్వీకారం చేయించారు.. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజల మధ్య ప్రతిజ్ఞ చేశారు. ఉప సర్పంచ్ గా ఎర్ర రాజు గౌడ్ వార్డ్ మెంబర్లు పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని ప్రమాణస్వీకారం చేశారు.అనంతనం సర్పంచ్. ఉప సర్పంచ్లకు వార్డ్ మెంబర్ కు శాలువాలతో సన్మానించిన ఎమ్మార్వో శ్రీనివాస్,ఈవో వెంకట రాములు,మండలంలో ఆయా గ్రామ పంచాయతీకార్యాలయాలలోసర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

# కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గం







**అక్షరవిజేత,రాయికోడ్:** ఈనెల 14వ తేదీన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, వార్డ్ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని అన్ని గ్రామల పంచాయతీ కార్యాలయలలో సోమవారం ఘనంగా జరిగింది,విరిచేత అధికారులు,పంచాయతీ కార్యదర్శులు ప్రమాణస్వీకారం చేయించారు, ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సర్పంచ్ లు మాట్లాడుతూ వార్డ్ సభ్యులు,గ్రామస్థుల సహకారం,పెద్దల సలహాలు సూచనలు,పంచాయతీ సిబ్బంది సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటుపడతామని,అలాగే గ్రామంలోని సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# మొగ్ధంపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన తిరుమలేష్





**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్ :** తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నూతనంగా కొలువుదీరిన గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులంతా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచిగా తిరుమలేష్ మరియు ఉప సర్పంచ్ గా నరేందర్, వార్డ్ మెంబర్లు కొలువదీరారు. ఈరోజు నుండి ఈ గ్రామ సర్పంచ్ గా కాకుండా గ్రామ సేవకుడిగా పని చేస్తానని గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతితంగా ఎల్లవేళలా కృషి చేస్తానని తిరుమలేష్ తెలపడం జరిగింది ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా మండల నాయకులు యం భాస్కర్,కృష్ణయ్య గౌడ్, కురువ ఆశప్ప,మొగ్ధంపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ,మాజీ సర్పంచ్ సుశీలమ్మ, మాజీ ఉప సర్పంచి కోట్ల వెంకట్రాములు గ్రామస్తులు హాజరు కావడం జరిగింది...

# కోహెడ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన బందెల సుజాత, బాలకిషన్





**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బందెల సుజాత, బాలకిషన్ మరియు ఉప సర్పంచ్ కందాల వెంకటేష్, మరియు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి మాధురి, కారోబార్ తలారి అనిల్, గ్రామపంచాయతీ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొని నూతన పాలక మండలికి అభినందనలు తెలిపారు.

# చెట్ల తిమ్మాయపల్లిలో చెట్ల కింద ప్రమాణ స్వీకారం



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో పాలకవర్గం గ్రామపంచాయతీ భవనం లేక చెట్ల కిందనే ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ప్రమాణ స్వీకారం లో భాగంగా సర్పంచ్ మాలోత్ అంసీ మనోహర్ మరియు ఉప సర్పంచ్ షేక్ సద్దాం హుస్సేన్, వార్డు సభ్యులు ఒక్కొక్కరిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. గత పది ఏళ్ల పాలనలో కనీసం గ్రామపంచాయతీ భవనం నిర్మించకపోవడం వల్ల చెట్ల కింద చేయడం జరిగిందని నూతన పాలకవర్గం సభ్యులు, గ్రామంలో గ్రామస్తులు గ్రామపంచాయతీ నిధులు ఉండి కూడా పంచాయతీ భవనం నిర్మించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఇకనుంచి అయినా గ్రామంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్లాలని పాలకవర్గ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాల సేవలు భేష్






**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లాలో భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ అన్నారు. పోలీసు శాఖ మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో రేకుర్తి- కొత్తపల్లి రోడ్డులో నిర్వహిస్తున్న భరోసా కేంద్రం మొదటి వార్షికోత్సవానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సైబర్ క్రైమ్, మాధక ద్రవ్యాలు, పిల్లలు, మహిళలపై వేధింపులు వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపుల నివారణకు, వేధింపులకు గురైన సమయంలో ఆదరణకు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. భరోసా కేంద్రాల్లో వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నందున బాధితుల్లో ధైర్యాన్ని నింపుతాయని అన్నారు. కరీంనగర్ భరోసా కేంద్రంలో కేసులు తక్కువగా నమోదవడం మంచి విషయమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. ఏడాది క్రితం ప్రారంభమైన భరోసా కేంద్రం ఎన్నో మైలురాళ్లను దాటిందని తెలిపారు. అనేక కేసుల్లో మహిళలకు చిన్నారులకు అండగా నిలిచి బాధితుల్లో ధైర్యాన్ని నింపిందని అన్నారు. బాధితులకు వైద్య, న్యాయ సహాయం అందించడం కౌన్సిలింగ్ ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం నింపి జీవితంలో ముందడుగు వేసేందుకు సహకరించడం భరోసా కేంద్రం ద్వారా సాధ్యమైందని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. మహిళలు, చిన్నారులు లైంగిక వేధింపులు, హింసకు గురైన సందర్భంలో బాధితులకు ఒకే చోట వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్ వంటి వివిధ సేవలను అందించేందుకు కరీంనగర్ భరోసా కేంద్రం ప్రారంభించామని తెలిపారు. ఈ కేంద్రం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు 47 ఫోక్సో, 13 అత్యాచారం కేసులు నమోదు చేశామని తెలిపారు. బాధితులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించామని అన్నారు. కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో మనోధైర్యాన్ని నింపడమే కాకుండా వివిధ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు శిక్షణలు ఇప్పించామని అన్నారు. మహిళలు 18 సంవత్సరాలు లోపు ఉన్న బాల బాలికలు ఎవరైనా నేరుగా గాని, పోలీస్ స్టేషన్ ద్వారా భరోసా కేంద్రం సేవలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పోలీస్ అధికారులు, భవిత కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్...




**వరంగల్ జిల్లా, అక్షర విజేత, ప్రతినిధి :** డిసెంబర్22 డిసెంబర్ 20,21వ తేదీలలో విశాఖపట్నంలో జరిగిన 34వ ఇంటర్నేషనల్ వాకర్స్ కన్వెన్షన్ లో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ 2019వ సంవత్సరం నుండి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, వాకర్స్ ఇంటర్నేషనల్ లో బాధ్యుడిగా కొనసాగుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ గా, క్యాబినెట్ సెక్రటరీగా, ఎన్నో ప్రజాయుత, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వారి యొక్క సేవలను గుర్తించిన వాకర్స్ ఇంటర్నేషనల్ వారు డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ని వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా ఎన్నిక కావడానికి కృషిచేసిన వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా,,రవిరాజు కి, వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు దేశిని లక్ష్మీనారాయణ గౌడ్ కి, తడక కుమారస్వామి కి, ఎల్ల గౌడ్ కి, జంగా గోపాల్ రెడ్డి కి, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ... రాబోయే రోజులలో వాకర్స్ ఇంటర్నేషనల్ నుండి ఎన్నో ప్రజాయుత సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తానని, వాకర్స్ ఇంటర్నేషనల్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## తడ్కల్ గ్రామ సచివాలయంలో సర్పంచ్ ఎలిశల సుగుణ మల్లారెడ్డి, ప్రమాణ స్వీకారం

ఉప సర్పంచ్ భగవాన్ సమీర్.







**అక్షర విజేత,కంగ్టి :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ గ్రామ సచివాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు,ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి ఎలిశల సుగుణ మల్లారెడ్డి,ఉప సర్పంచ్ భగవాన్ సమీర్,వార్డ్ సభ్యులను అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఎటువంటి భేద భావాలు చూపకుండా అందరితో మమేకమై గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు.అనంతరం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి,మాజీ ఎంపీపీ పండరి నాథ్ రావ్ నాయక్,పెద్ద మల్లారెడ్డి,కోటగిరి మనోహర్,డాక్టర్ హమీద్,పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అసిఫ్ నగర్ గెజిటెడ్ ప్రభుత్వ పాఠశాలలో గణిత ల్యాబ్ ప్రారంభోత్సవ వేడుకలు





**అక్షరవిజేత సికింద్రాబాద్ :** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా అసిఫ్ నగర్ మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (గెజిటెడ్) నందు గణిత ల్యాబ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. రామానందయ్య, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, గోషాకట్ ప్రధానోపాధ్యాయురాలు సునీతా యాదవ్ తో కలిసి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రం తార్కిక ఆలోచనను పెంపొందిస్తుంది. చదివి నేర్చుకున్న దానికంటే చేసి నేర్చుకున్నది ఎంతో గుర్తుంటుందని పిల్లలకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పిల్లలు గణిత ల్యాబ్ ను బాగా ఉపయోగించుకోవాలని అన్నారు.పిల్లలకు గణిత క్విజ్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం కోసం విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగింది. పౌష్టికాహారం తినడం వల్ల అనారోగ్య బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని,మంచిగా చదువుకుంటామని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జె సునీత గారు పిల్లలకు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామ్ మనోహర్, ప్రకాష్, హిమబిందు, సమీన, జీనత్ బేగం, మాధవీలత, కారోల్, నీరజ్ మరియు వెంకటేశ్వర రావు లు పాల్గొన్నారు.

## కొత్త ఉపాధిహామీ పథకానికి వ్యతిరేకంగా సికింద్రాబాద్‌లో వామపక్షాల నిరసన




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఉపాధిహామీ పథకాన్ని తక్షణమే రద్దు చేసి, పాత ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. గతంలో అమలులో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే ఉద్దేశంతో కేంద్రం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా, నూతన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సికింద్రాబాద్ ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం ముందు వామపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో సీపీఐ, సీపీఎం నాయకులు నారాయణ, రాఘవులు సహా పలువురు వామపక్ష నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామీణ పేదలకు భరోసా కలిగించబడిందని, దానిని బలహీనపరిచే చర్యలు సహించబోమని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ పేరును మార్చాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం కొత్త ఉపాధిహామీ పథకాన్ని తీసుకువచ్చిందని, దీనివల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని వామపక్ష నాయకులు విమర్శించారు.

## 45 ఏళ్ల నిరీక్షణకు తెర..

కొత్త బస్తీకి రైల్వే కల్వర్టు మంజూరు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** అల్వాల్ సర్కిల్ పరిధిలోని 190వ డివిజన్ కొత్త బస్తీ వాసులకు ఎట్టకేలకు ఊరట లభించింది. గత 45 సంవత్సరాలుగా రైల్వే కల్వర్టు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషితో రూ.1.40 కోట్ల వ్యయంతో రైల్వే కల్వర్టు మంజూరైంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెలిమెల మహేష్ ఆధ్వర్యంలో కొత్త బస్తీ వాసులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలంలో నీటిముంపు, రాకపోకల సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో ఎదురయ్యే కష్టాలు ఇక ముగిసినట్లేనని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. రైల్వే జనరల్ మేనేజర్‌ను పలుమార్లు కలిసి సమస్యను వివరించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే చొరవతోనే ఈ కల్వర్టు మంజూరైందని బస్తీ వాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జావేద్, ప్రశాంత్ రెడ్డి, మొహమ్మద్ మక్బూల్, మొహమ్మద్ ముక్తార్, సలీం, అజార్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాణి కాన్వెంట్ వార్షికోత్సవ వేడుకలు








**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** న్యూ బోయినపల్లి లోని వాణి కాన్వెంట్ హై స్కూల్, లిటిల్ లిల్లీ హై స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమాన్ని హరిహర కళాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, వివిధ ఆటపాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఉత్సాహపరిచాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ ముఖ్య అతిథులైన జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్‌లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సోమవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కిరణ్ యాదవ్ రూపొందించిన 2026 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు ప్రజలతో నిత్యం అనుసంధానంగా ఉండి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కార్పొరేటర్ జూపెల్లి సత్యనారాయణ రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బొబ్బ నవతారెడ్డి, రోజా కలిదిండి, సాయి యాదవ్, వాలా హరీశ్రావు, శ్రీనివాసరావు, రామకృష్ణా గౌడ్, అల్లాద్దీన్ పటేల్, పార్నంధి శ్రీకాంత్, సి.శ్రీకాంత్, సంతోష్ రెడ్డి, యశ్వంత్, మల్లేష్, నర్సింగరావు, జహంగీర్, హనుమంతు, వంశీ, రవి, శ్రీను, రాజు, యమవలస రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేట్ కాలనీలో ఇందిరమ్మ ఇంటి భూమి పూజ



**అక్షర విజేత బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని ముత్యంపేట్ కాలనీకి చెందిన నాటవే అనుసయకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కె పాడురంగ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పండు స్వామి, బుక ప్రకాశ్, విఠల్, గణేష్, కిషన్ పాల్గొన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, యువజన సంఘం సభ్యులు నరేష్, రవి, కిరణ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి




**అక్షర విజేత మరిపెడ:** సోమవారం మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో మహేష్ డిజిటల్ స్టూడియో ను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాలపై మాత్రమే ఆధారపడకుండా, స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుంటే ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని వారు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాలు, చిన్న పరిశ్రమలు, హస్తకళలు, డైరీ, పౌల్ట్రీ, కంప్యూటర్ సేవలు, ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారాలు యువతకు మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత కోసం వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలు, రుణ సౌకర్యాలు, సబ్సిడీలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. స్వయం ఉపాధి ద్వారా యువత తమ కుటుంబాల జీవన స్థాయిని మెరుగుపరచడమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సద్వినియోగం చేసుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు యువత తమ అనుభవాలను పంచుకుంటూ, స్వయం ఉపాధి వల్ల తమ జీవితాల్లో వచ్చిన మార్పులను వివరించారు. యువత స్వయం ఉపాధితో ఎదిగినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూరబోయిన ఉప్పలయ్య, పెద్దపులి శ్రీను, పులుసు మల్లేశం, రేఖ నరేష్, రేఖ వెంకటేష్, ఓరా బాబు, వార్డు సభ్యులు బోడపట్ల నవీన్ కుమార్, బోడపట్ల యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న అభిమాని బొమ్మారం సర్పంచ్ గా మట్టెల రమేష్





**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా మట్టల రమేష్ 48 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడం జరిగింది. గెలుపొందిన మట్టల రమేష్ సర్పంచి నీ తన స్నేహితులు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. మట్టల రమేష్ మాట్లాడుతూ బొమ్మారం సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలియజేశారు. అంతేకాకుండా గ్రామపంచాయతీకి అవసరమైన సిసి రోడ్లు , అండర్ డ్రైనేజ్, వీధి దీపాలు మరియు అన్ని రకమైన పనులను పూర్తి చేస్తానని తెలియజేయడం జరిగింది. వార్డు సభ్యులుగా మొదటి వార్డు అభ్యర్థిగా మట్టల మల్లేష్, రెండోవాడు అభ్యర్థిగా మట్టల మమత, మూడోవాడ అభ్యర్థిగా చిన్న మట్టెల మల్లేష్, నాల్గవ వార్డు ఉప సర్పంచ్ గా కుమ్మరి లక్ష్మి, ఐదవ వార్డు కంపె స్వరూప, ఆరవ వార్డు కంపే శ్యామల, ఏడవ వార్డు బుల్లబోయిన ప్రవీణ్, ఎనిమిదవ వార్డు మట్టల సాయికిరణ్ గా గెలుపొందారు.

## గుండెపూడి గ్రామంలో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్, వార్డు సభ్యులు



**అక్షర విజేత మరిపెడ:** గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన లకవత్ రవికుమార్, మరియు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు గడ్డం ఉపేందర్ రెడ్డి, బోడపట్ల ఉమా,బోడపట్ల నవీన్ కుమార్, బోడపట్ల యాకస్వామి, దూబక్ వినోద, పెద్దపులి లచ్చు, బోడపట్ల మానస,వడ్లకొండ నరేష్, పసునూటి వెంకట్ రెడ్డి, వడ్లకొండ పద్మ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణు గోపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి కృష్ణ, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొని నూతన పాలక మండలికి అభినందనలు తెలిపారు.

# సర్పంచ్‌ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లల ప్రమాణ స్వీకారకార్యక్రమం







### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**అక్షర విజేత,గణపురం:** గణపురం మండలంలోఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో భాగంగా గణపురం గ్రామ పంచాయతీలో పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపిన భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూగ్రామ ప్రజలు మీపై నమ్మకంతో గ్రామాభివృద్ధికి కష్టపడే వారిగ మిమల్ని ఓటు వేసి గెలిపించిన ప్రజలకు మీ తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ ప్రజలు ఇచ్చిన ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని కోరుతూ తన మన బేధం లేకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు.గణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం కార్యక్రమం సందర్భంగా మొదట పూజ కార్యక్రమంశ్రీ గోవర్ధన వేణుగోపాలాచార్యులు ప్రత్యేక పూజ నిర్వహించి సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు నెంబర్లు దేవుని ఆశీస్సులతో తమ పదవి బాధ్యతలను నిర్వహించాలని దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ తమపై ఉండాలని ఆశీర్వదించారు.ఈ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం గణపురం ఎంపీడీవో ఆధ్వర్యంలో గణపురం సర్పంచ్ పదవి బాధ్యతలు స్వీకరించిన కటుకూరి రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ పదవి బాధ్యతలు స్వీకరించిన ఓరుగంటి కృష్ణ,అదేవిధంగా గణపురం గ్రామపంచాయతీలో మొత్తం14 వార్డు మెంబర్లు:1వ వార్డు మెంబర్ పాసికంటి రామకృష్ణ,2వ వార్డ్ మెంబర్ తిక్క సంపత్,3వ వార్డ్ నెంబర్ నేరెళ్ల లక్ష్మి శంకర్,4వ వార్డ్ మెంబర్ ఎస్.కె అబేద చందు,5వ గడ్డం హనుమంతు, 6వ వార్డు మెంబర్ నారగాని వాణి మోహన్, 7వ వార్డు నెంబర్ గంధం ఓదాకర్,8వ వార్డ్ మెంబర్ మంద అశోక్,10వ వార్డు మెంబర్ కట్ట మురళి,11వ వార్డు మెంబర్ పసునూటి సౌమ్య శంకర్,12వ వార్డు మెంబర్ కొలిపాక అనిల్, 13వ వార్డు మెంబర్ దూడపాక గీత పున్నం, 14వ వార్డ్ నెంబర్ పి.సమతలు ప్రమాణ స్వీకారంచేశారు.

# కంటోన్మెంట్‌లో పథకాల అమలును వేగవంతం చెయ్యాలని తహసిల్దార్‌కు వినతి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున సోమవారం తిరుమలగిరి మండల తహసిల్దార్ బిక్షపతిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ పరిధిలో పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు వేగవంతంగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వివిధ సర్టిఫికెట్ల కోసం దాఖలైన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై తహసిల్దార్ బిక్షపతి సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కొండాపూర్ కలాన్ గ్రామ సర్పంచ్ గా వడ్డే మాధవి యాదయ్య ప్రమాణ స్వీకారం

### గెలిచిన వారందరూ బాధ్యతతో కలిసి పనిచేసీ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి

### బిజెపి పార్టీ వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్ల నందు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ లో గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డే మాధవి యాదయ్య ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమములో బిజెపి పార్టీ వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్ల నందు పాల్గొని వారికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గెలుపు కోసం కృషిచేసిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గెలిచినవారు అందరూ భాద్యతో కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరమేష్ ,కుర్వ భారతమ్మ గంతల సుదర్శన్ రెడ్డి పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారుడికి దక్కిన ఉప సర్పంచ్ పదవి



**అక్షర విజేత మరిపెడ:** మరిపెడ మండలం గుండపూడి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు గడ్డం ఉపేందర్ రెడ్డికి గ్రామ ప్రజలు తగిన గౌరవం అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఆయనకు తాజాగా ఉప సర్పంచ్ పదవి దక్కింది. తెలంగాణ ఉద్యమ కాలంలో గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అనేక కార్యక్రమాల్లో పాల్గొని, ఉద్యమాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడంలో గడ్డం ఉపేందర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండి, తెలంగాణ స్వాభిమానాన్ని చాటిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆయనపై పూర్తి విశ్వాసంతో ఓటు వేసి ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఉద్యమకారుడిగా చేసిన సేవలకు ఇది తగిన ఫలితమని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నూతన ఉప సర్పంచ్ గడ్డం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యా%-%ఆరోగ్య సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే యువత ఉపాధి అవకాశాల పెంపు, పేదల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ చేపడతానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్ అభినందించిన

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత కోహెడ ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామం లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్, సర్పంచు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా సర్పంచ్ సమిష్టిగా పనిచేయాలని సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి కోరారు.



# పెద్ద శంకరంపేట సంస్కార్ విద్యాలయంలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని సంస్కార్ విద్యాలయంలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ అబాకస్ నిర్వహించడంతోపాటు గణిత శాస్త్రంలోని మెలుకువలతో కూడిన ఉద్యాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుకేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి నరేష్. పి ఆర్ టి యు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి. రాజశేఖర్ రెడ్డి. సంస్కార్ విద్యాలయ కరస్పాండెడ్ సీతారామారావు దేశ్పాండే. బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. ఆర్ఎస్ఎస్ కార్యవాహ జైహింద్ రెడ్డి. ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి మేధలో ఘనంగా గణిత దినోత్సవం









### ఆకట్టుకున్న విద్యార్థుల గణిత ప్రయోగాలు

### గణిత ఉపాధ్యాయులకు సన్మానం

### విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠ్యాంశాల బోధన

బహుమతులు అందజేసిన కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి

**అక్షర విజేత, తాండూరు :** గణిత శాస్త్ర దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 138 జయంతిని తాండూరు పట్టణం శివాజీ చౌక్ లోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలను బోధించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తయారు చేసిన గణిత ఫార్ములాల చార్టులలో నైపుణ్యత కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. గణిత ఉపాధ్యాయులను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస రామాంజన్ అతి చిన్న వయసులోనే అపారమైన మేధస్సుతో ప్రపంచ శిఖరాలపై భారతదేశం కీర్తిని చాటి చెప్పిన మేధావి అన్నారు. దాదాపుగా 3900 గణిత సమీకరణాలను కనుగొన్నాడని అందుకే మన దేశం ప్రతి సంవత్సరం ఆయన జన్మదిన పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుతున్నామన్నారు. విద్యార్థులు రామాంజన్ ని ఆదర్శం తీసుకొని గణిత శాస్త్రంలో నైపుణ్యతను పెంపొందించుకొని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎదగాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ చక్కగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ గా ప్రమాణస్వీకారం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా













### సర్పంచ్ గంటరాని

**అక్షర విజేత మెదక్ :** "పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం గ్రామానికి సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసే గొప్ప అవకాశం నాకు రావడం నా జీవితంలో అత్యంత గౌరవంగా భావిస్తున్నాను. అఖండ మెజార్టీతో నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ నమ్మకం నా మీద పెట్టిన బాధ్యత. ఈ బాధ్యతను నేను మాటలతో కాదు, పనులతో నిరూపిస్తాను. నేను ఎల్లవేళలా ప్రజల పక్షాన ఉంటాను. మీ మధ్యే ఉంటాను. మీ సమస్యలు వింటాను. మీ బాధలు, అవసరాలు నాకు తెలుసుకుంటాను సర్పంచ్ పదవి నాకు అధికారం కాదు, సేవ చేసే అవకాశం. ఈ పదవిని నేను గౌరవంగా, నిజాయితీగా నిర్వహిస్తాను. మీరు ఇచ్చిన ప్రతి ఓటుకు న్యాయం చేస్తాను. గ్రామ అభివృద్ధి అనేది ఒంటరి నిర్ణయాలతో జరగదు. ప్రతి విషయాన్ని ప్రజలతో చర్చించి, గ్రామ అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతల ప్రకారం ముందుకు తీసుకెళ్తాను. గ్రామానికి ఏ పని అవసరమో, ఏ పని ముందు చేయాలో ప్రజల అభిప్రాయాలతోనే నిర్ణయిస్తాను. ఎలాంటి పనైనా పారదర్శకంగా జరుగుతుంది. ప్రతి రూపాయి గ్రామ అభివృద్ధికే ఖర్చవుతుంది. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు, విద్యుత్ సమస్యలు, గ్రామ మౌలిక సదుపాయాలపై నేను ప్రత్యేకంగా దృష్టి పెడతాను. సమస్య చిన్నదైనా, పెద్దదైనా దాన్ని నిర్లక్ష్యం చేయను. సమస్య పరిష్కారం అయ్యే వరకు నా ప్రయత్నం ఆగదు. గ్రామంలో ప్రతి ఇంటికీ అవసరమైన సదుపాయాలు అందేలా కృషి చేస్తాను. గ్రామంలో తీసుకునే ప్రతి నిర్ణయం స్పష్టంగా ఉంటుంది. ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తాను. అవినీతి, వివక్ష, పక్షపాతం లేకుండా పాలన సాగుతుంది. నా పాలనలో న్యాయం, నిజాయితీ మాత్రమే కనిపిస్తాయి. ప్రజలు నేరుగా తమ సమస్యలు చెప్పుకునే విధంగా నేను అందుబాటులో ఉంటాను. ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకం గ్రామానికి పూర్తిస్థాయిలో అందేలా నేను బాధ్యతగా పనిచేస్తాను. అర్హులైన వారికి హక్కులు అందేలా పర్యవేక్షణ చేస్తాను. ఎవరికైనా అనవసరంగా ఇబ్బంది కలగకుండా, ప్రతి పని సులభంగా జరిగేలా చర్యలు తీసుకుంటాను. గ్రామ పరిశుభ్రతపై నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాను. గ్రామం శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటుంది. ప్రతి వీధి, ప్రతి ప్రాంతం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటాను. ఇది కేవలం నా పని కాదు, గ్రామ అభివృద్ధిలో భాగంగా నేను తీసుకునే బాధ్యత. ఈ గెలుపు నా వ్యక్తిగత విజయం కాదు. ఇది గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి గుర్తింపు. ఈ నమ్మకాన్ని నేను జీవితాంతం గౌరవిస్తాను. మాటిచ్చిన పనిని తప్పకుండా పూర్తి చేస్తాను. మీ ఆశీర్వాదంతో, మీ సహకారంతో అన్నారం గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తాను. మీరు నన్ను నమ్మినట్లే, నేను మీ నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తాను. ఈ రోజు నుంచి నా ప్రతి అడుగు అన్నారం గ్రామ అభివృద్ధికోసమే ఉంటుంది. ఈ సందర్భంగా ప్రమాణస్వీకారంలో గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పీరంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా

### గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తా

### గ్రామంలో కార్పోరేట్ పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తాం

### నల్లాల బావి నుండి వాటర్ ట్యాంకు వరకు నీటి సరఫరాకు చర్యలు

### పీరంపల్లి సర్పంచుగా ప్రమాణ స్వీకారం చేసిన బావనోల్ల గురువారెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 2025 డిసెంబర్ 22 సోమవారం పీరంపల్లి గ్రామ సర్పంచుగా బావనోల్ల గురువారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. వికారాబాద్ మండల వ్యవసాయ అధికారిణి ప్రసన్న లక్ష్మి సర్పంచ్, వార్డు సభ్యులచే భగవంతుని సాక్షిగా పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పీరంపల్లి నూతన సర్పంచ్ బావనోల్ల గురువారెడ్డి మాట్లాడుతూ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. గ్రామంలోని అనుభవజ్ఞులైన విద్యావంతుల సహాయ సహకారం తీసుకుంటానని తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతలకు ఏ ఆటంకం కలగకుండా అందరినీ కలుపుకొని సమన్వయంతో ముందుకు వెళ్తానని చెప్పారు. నేను గతంలో సర్పంచుగా గెలిచిన పాలనకాలంలో గ్రామానికి సోలార్ ప్రాజెక్ట్ తేవడంతో ఆర్థిక అండ లభించిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత 5 సంవత్సరాల పాలనలో అభివృద్ధి ఏ మాత్రం జరుగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాబోవు 5 సంవత్సరాల పాలనలో గ్రామాన్ని అభివృద్ధి చేసి మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సభా సాక్షిగా స్పష్టం చేశారు. నేను సర్పంచుగా గెలిచిన అహంకారం అధికారం నాలో ఎప్పటికీ ఉండదని ఆయన వెల్లడించారు. గ్రామ ప్రజలలో నేను ఒకనిగా ఉంటాను తప్ప నాకంటూ ఒక ప్రత్యేక వ్యవహార శైలి ఉండదన్నారు. ఓడిన వారు గెలిచిన వారిని అభినందించడం మహోన్నత ఘట్టం అని గుర్తు చేశారు. గ్రామంలో ఉన్నత విద్యావంతులు ఎక్కువ సంఖ్యలో రావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను చదివించాలని హితవు పలికారు. ఎక్కువ మంది విద్యావంతులు ఉంటే గ్రామం శాంతి సామరస్యంతో విరాజిల్లుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మొట్ట మొదటి అభివృద్ధి పనిగా నల్లాల బావి నుండి ట్యాంకు వరకు నీటి సరఫరా చేసే పనిని చేపడుతామని సభా సాక్షిగా అభిప్రాయాన్ని తెలిపారు. గ్రామంలోని పాఠశాలను కార్పోరేట్ పాఠశాలగా మార్చాలనే దృఢ సంకల్పం ఉందన్నారు. పరమేశ్వరుని గుట్ట సమీపంలో 42 ఎకరాలలో కంపెనీలు వచ్చేలా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. స్మశాన వాటిక, మహిళల ఆర్థిక అభివృద్ధి, వైద్య ఆరోగ్య శిబిరాలు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, ప్రభుత్వ పథకాలు ఏవి వచ్చినా పీరంపల్లి నుండి ప్రప్రథమంగా ప్రారంభం అయ్యేలా వేదికపై ఆసీనులైన అధికారులకు సూచించారు. గ్రామానికి వచ్చే ఏ రకమైన నిధులు గ్రామ సభలో చర్చించిన అనంతరం అభివృద్ధి పనులు చేపడుతామని ఆయన స్పష్టం చేశారు.



# కొట్టె తారమ్మ మృతి మాజీ ఎంపీ నామ సంతాపం

**అక్షర విజేత ఖమ్మం:**లక్ష్మీదేవి పల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టె వెంకటేశ్వరరావు మాతృమూర్తి తారమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వెంకటేశ్వరరావు మాతృమూర్తి తారమ్మ మృతి బాధాకరమని పేర్కొన్న నామ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని ప్రార్థించారు.

అక్షర విజేత


# గ్రామపంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దండి






## ఎనూతన గ్రామ పంచాయతీల పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్

**అక్షర విజేత కామేపల్లి:-** పల్లె సీమలే దేశానికి పట్టుగొమ్మలు అని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లు అని పలికిన మహాత్మా గాంధీ చెప్పిన విధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకొని, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పాలకవర్గ సభ్యులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు, మద్దినేని రమేష్ బాబు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం కొలువు తీరాయి. ఈ నేపథ్యంలో కామేపల్లి మండలం కొమ్మినేపల్లి, రిక్కి తండా మరియు పలు గ్రామపంచాయతీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో మల్లి బాబు యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన పాలకవర్గ సభ్యులకు సర్పంచులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను మెప్పించే విధంగా పాలన సాగాలని, నిస్వార్థమైన సేవ పక్షపాతం లేకుండా పాలన అందించాలని, గ్రామంలోని సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా గా భావించాలని సూచించారు. గెలుపు ఓటములు శాశ్వతం కాదని, ఎన్నికలకు ముందు రాజకీయాలు వర్గాలు మాత్రమే ఉండాలని, తదనంతరం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అందరూ సహకరిస్తేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని, దీని ద్వారా ఆదర్శ గ్రామంగా తయారు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. ఓడిపోయిన వారు కూడా ప్రజలలో ఉంటే ఎప్పటికైనా గెలుపు సాధ్యమవుతుందని, నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని మనోధైర్యం కల్పించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రభుత్వానికి గ్రామానికి మధ్య మధ్యవర్తిత్వం వహించి పథకాలు పూర్తిస్థాయిలో అమలయ్యేటట్లుగా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో , అధికారులు అనధికారులు కొమ్మనేపల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ, రిక్కి తండా సర్పంచ్ గుగులోతు రమాదేవి, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, పరిమిశెట్టి సాంబయ్య, వార్డు మెంబర్లు బానోతు బుజ్జి,జాటోత్ కవిత చిన్నబోయిన అరుణ, ఉబ్బరి నాగార్జున, కురుసం రామ్మూర్తి గుగులోతు కిషన్, ధనియాకుల మాధవరావు, ధనియాకుల బేబీ, భూక్య అరుణ, బాదావత్ రాజి, షేక్ మీరాంబి, ధరావత్ లాలు, దొడ్డ పరమేష్, బానోత్ రామచంద్ర, మరియు గ్రామ పెద్దలు గుగులోతు రవి, కొమ్మినేని శ్రీనివాసరావు, శీలం పుల్లయ్య షేక్ రబ్బానీ పాషా జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ డేరంగుల తిరుపయ్య రాయల నాగ శంకర్, బండి ఉపేందర్, జన్నారపు లింగయ్య, దొడ్డ వేణు, చల్ల మల్లయ్య, బుక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు, ఉబ్బని రాములు, ఉబ్బని భద్రయ్య , చిన్నబోయిన కృష్ణ, సత్యం, కోట రాజు కోట అనిల్, వీరబాబు కానబోయిన బిక్షం, జాటోత్ రామ కురసం అచ్చయ్య,బానోతు దేవ సింగ్, బానోతు దానియా, మరియు కార్యకర్తలు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కానీపర్తి నూతన పాలకవర్గాని సన్మానించిన స్నేహ సేవ ఫౌండేషన్



**అక్షర విజేత, కమలాపూర్:** కమలాపూర్ మండల పరిధిలోని స్నేహ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కానీ పర్తి గ్రామ నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గానికి మరియు గ్రామ సిబ్బందిని అధికారులను సన్మానించారు. స్నేహ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కానీ పర్తి గ్రామంలో పుట్టిపెరిగి ఉపాధి కోసం దేశాన్ని వదిలి దుబాయిలో పనిచేస్తూ తను పుట్టిన ఊరికి ఏదైనా సేవ చేయాలన్న సంకల్పంతో గత 13 సంవత్సరాల క్రితం స్నేహ సేవ ఫౌండేషన్ ని స్థాపించారు. తను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలతో సేవా కార్యక్రమాన్ని ప్రారంభించిన తను నిరంతరం తన ఊరి బాగోగుల కోసం అలుపెరుగని సైనికుడిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని ప్రజలు అన్నారు. తను చేసే మంచి పనులలో తనలాగే సేవ చేయాలనుకున్న తన ఊరి వారిని వారిని స్నేహ సేవ ఫౌండేషన్ లో సభ్యులుగా చేసి మనం మన కోసం కాదు నలుగురి కోసం బ్రతకాలి అన్న కవి కాళోజీ మాటల్ని నిజం చేస్తూ ఊరి ప్రజల ఆదరాభిమానాన్ని అందుకుంటూ స్నేహ సేవ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను తన ఊరి కి పరిమితం కాకుండా మండల స్థాయి తీసుకువెళ్లారు. అంచలంచలుగా స్నేహ సేవ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించాలని మనస్ఫూర్తిగా కానిపర్తి గ్రామ ప్రజలు ఆ భగవంతున్ని కోరుకుంటూ మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో ఆర్థిక అభివృద్ధి సాధిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహ సేవ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాం రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరెడ్డి సంధ్యారాణి, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు జనగాం సుమన్, కార్యదర్శి జనగాని రామ్మోహన్, సహాయ కార్యదర్శి కన్నెబోయిన అశోక్, మాజీ ఎంపీడీవో తొగరి హనుమయ్య ,కోడిగుటి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ల నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ ల ప్రమాణ స్వీకార మహోత్సవం



## పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం లో వివిధ గ్రామపంచాయతీలలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ అభ్యర్థుల ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొని వారికీ అభినందనలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్. కొర్లబోడు తండా మరియు ఈ ర్ల పూడి గ్రామపంచాయతీలలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని వారికి అభినందనలు తెలిపినారు. ఈ కార్యకమంలలో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ తదితరులు.





# శ్రీవారి నగర్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిథిగా ఎర్రమళ్ళ శ్రీనివాసరావు టీఎన్జీవో




**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ:-** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీవారి నగర్ కాలనీ నందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు వేడుకలకు ముఖ్య అతిథిగా ఎదులాపురం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా నాయకులు ఎర్రమళ్ళ శ్రీనివాసరావు ,పాస్టర్ దార సందీప్ పాల్గొని మాట్లాడుతూ ఏసుక్రీస్తు యావత్ మానవాళికి ఆదర్శమని సర్వ మానవాళికి శాంతి, ప్రేమ, కరుణ సహనాల సందేశాన్ని పంచి తమ ప్రాణాన్ని సైతం శాంతి కోసం అర్పించిన శాంతి దూత ఏసు అని యేసు చూపిన మార్గంలోనే ప్రతి ఒక్క క్రైస్తవ సోదరులు మానవాళి పయనించాలని కోరారు సర్వ మతాల సమ్మేళనమే మన శ్రీవారి నగర్ అని అన్ని రకాల కుటుంబాలు సెమీ క్రిస్మస్ వేడుకలు క్రిస్టియన్స్ సోదరుల తో కలసి సెమీ క్రిస్మస్ వేడుకలు చేయటం అభినందియమని ప్రత్యేకంగా మన కాలనీ లో నీ క్రాంతి కవిత కుటుంబాన్ని అభినందిస్తున్నామని అన్నారు సెమీ క్రిస్మస్ గురించి మత పెద్ద దార సందీప్ వాక్యము మరియు ప్రార్థన చేయించారు ఆ తర్వాత పాస్టర్ గారిని ఘనంగా సన్మానించారు అనంతరం చిన్నారులతో క్రిస్మస్ కేకును కట్ చేసి మిఠాయిల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎర్రమళ్ళ శ్రీనివాసరావు ,క్రాంతి కుమార్, కవిత, అభిలాష్ ,తుమ్మల శివరామకృష్ణ ప్రసాద్ ,రవి కృష్ణ ,పరశురాం శ్రీనివాస్ నాయుడు, మహబూబ్ జానీ, శ్రీనివాస బాబు ,చిన్న రామయ్య, కిరణ్ కుమార్, ఆనంద చారి ,బుచ్చిరెడ్డి, సూరిబాబు, రామకృష్ణ ,పృధ్వి, కర్నే వెంకయ్య , సువార్త తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట సర్పంచ్ గా పావణి-నరేందర్ గౌడ్ ప్రమాణస్వీకారం-బాధ్యతల స్వీకరణ





## ప్రమాణస్వీకారం చేయించిన ఎంపిడిఓ విష్ణువర్ధన్

## పాపన్నపేట గ్రామ అభివృద్ధికి కృషి

## భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు-పావణి

**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా సోమవారం ఉదయం పంచాయతీ కార్యాలయంలో లింగంపేట పావణి నరేందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. పాపన్నపేట ప్రజల సమక్షంలో పంచాయితీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం వైభవంగా జరిగింది. పాపన్నపేట ఎంపీడీఓ విష్ణువర్ధన్ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించగా, సర్పంచ్ గా లింగంపేట పావణి నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ గా దూదేకుల సద్దాం హుస్సేన్, వార్డ్ సభ్యులుగా ఎర్రోళ్ల రాజు,నీరుడి భూమయ్య, ఏలూరి నాగమణి, కుంటిగారి పోలు,గణపురం గీత, శ్రీరామ్ దుర్గయ్య, నాయికోటి శ్రీను, మహమ్మద్ అహమ్మద్ అలీ, వారే బాలమణి, బేస్త ఎల్లమ్మ, సీతానగరం రాజు,నీరుడి సునీత, నల్లోల్ల దుర్గమ్మ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ గా పావణి నరేందర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, వార్డ్ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. అనంతరం సర్పంచ్ ఎల్ పావణి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించిన ఓటరులందరికి ప్రత్యేకంగా శిరస్సువంచి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. పాపన్నపేట అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ల సహాయ సహాకారాలతో సంక్షేమం-అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. పారిశుద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత నిస్తానని తెలిపారు. అవసరం ఉన్న ప్రాంతాల్లో డ్రైనేజీలను, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు రోజు త్రాగునీరు సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని పావణి నరేందర్ గౌడ్ తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డులో త్వరలో పర్యటించి సమస్యలను తెలుసుకొని తన పరిధిలో ఉన్న సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. తనతో కాని పెద్ద సమస్యలు ఉంటే ఎమ్మెల్యే, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను



పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పావని నరేందర్ గౌడ్ తెలిపారు. త్రాగునీటికి ఇబ్బందులు ఉన్న మదిరే కొత్తపల్లిలో బోర్ వెయిస్తున్నట్లు పావణి వివరించారు.

**సర్పంచ్ పావణి నరేందర్ కు ఘన సన్మానం**

నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారోత్సవం సర్పంచ్ బాధ్యతలను స్వీకరించిన పాపన్నపేట సర్పంచ్ లింగంపేట పావని నరేందర్ గౌడ్ ను నాయకులు, పాపన్నపేట ప్రజలు శాలువాలతో,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# గుండె నెమ్లి సర్పంచ్ గా మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం

## పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తా సర్పంచ్ మోహన్ రెడ్డి



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని గుండె నెమిలి గ్రామ నూతన సర్పంచ్ గా మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ గా సాయిలు, పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖండ మెజార్టీతో నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నమ్మకం నా మీద పెట్టిన బాధ్యత, ఈ బాధ్యతను నేను మాటలతో కాదు పనులతో నిరూపిస్తానన్నారు. ఎల్లవేళలా ప్రజల పక్షాన ఉండి, సమస్యలు, మీ బాధలు, అవసరాలు తెలుసుకొని గ్రామాన్ని నిజాయితీగా పరిపాలిస్తానన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరితో చర్చించి గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యతల ప్రకారం ముందుకెళ్తానన్నారు. ప్రతి రూపాయి గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తానని, త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామ అభివృద్ధి దిశగా సాగుతునన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు, పెద్దలకు, యువ నాయకులకు, మహిళలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# మహేశ్వరం సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన మునగపాటి నవీన్



**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతలుగా స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే . ఇందులో భాగంగా ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రమాణ స్వీకారం చేశారు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు అందరూ ప్రమాణ స్వీకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది . మహేశ్వరం మండల కేంద్రంలో ని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులు అందరిని ప్రత్యేక అధికారి ఎంపీడీవో శైలజ రెడ్డి, హాజరై వీరిని ప్రమాణస్వీకారం చేయించారు . ఈ సందర్భంగా సర్పంచి గా ఎన్నికైన మునగపాటి నవీన్ ప్రమాణం చేస్తూ శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని, భారతదేశ సార్వ భౌ మత్వం, ఏకత్వన్నీ కాపాడుతానని, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 దాని కింద రూపొందించిన నియమా నిబంధన ప్రకారం, నా విధులు బాధ్యతలు భయము పక్షపాతము లేకుండా నిష్పతతో నిజాయితీతో నిర్వహిస్తానని ప్రమాణం చేశారు . అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలోని భారీ ర్యాలీతో సర్పంచ్ గ మునగపాటి నవీన్ గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.అంతేకాకుండా గ్రామప్రజలందరూగెలిపించినందుకు వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉంటానని తెలిపారు. మహేశ్వరం గ్రామాన్ని మన అందరం కలిసి చక్కదిద్దుకొని అభివృద్ధి చేసుకుందామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు. గ్రామ వార్డు సభ్యులందరూ, పంచాయతీ కార్యదర్శి , గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు .



## శేట్లూర్ గ్రామ సర్పంచ్, పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని శేట్లూర్ గ్రామ సర్పంచ్ గా కాళోజి విఠల్ రావ్, ఉప సర్పంచ్ రమేష్, పాలకవర్గం సోమవారం ప్రమాణం స్వీకారం చేశారు. గ్రామ ప్రజలు, నాయకులు, అధికారుల సమక్షంలో జరిగిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సర్పంచ్ తెలిపారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందించి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందించి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

## ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### స్పీకర్ సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకొని వస్తా

### రాజకీయాలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

### మైలారం దేవరంపల్లి గ్రామ సర్పంచ్ గా కొమ్మని అనంతయ్య, ఉప సర్పంచ్ గా మాడపు వసంత బసవలింగం ప్రమాణ స్వీకారం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మైలారం దేవరంపల్లి గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య అన్నారు. సోమవారం వికారాబాద్ ఎంపీడీవో వినయ్ కుమార్ మైలారం దేవరంపల్లి సర్పంచిగా కొమ్మని అనంతయ్య, ఉప సర్పంచ్ గా మాడపు వసంత బస్వలింగం, వార్డు సభ్యులను దైవసాక్షిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య మాట్లాడుతూ, ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు. శాసనసభాపతి సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు ,రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు. గ్రామంలో నీటి సమస్య లేకుండా చూస్తానని స్పష్టం చేశారు. అర్హులకు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం దేవరంపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాళ్ళచిట్టంపల్లి సర్పంచుగా ఎజాస్ ప్రమాణ స్వీకారం

### గ్రామ అభివృద్ధి ప్రథమ లక్ష్యం

### అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధి ప్రథమ లక్ష్యంగా కృషి చేస్తానని మహమ్మద్ ఎజాష్ అన్నారు. 2025 డిసెంబర్ 22 సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల రాళ్లచిట్టంపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా మహమ్మద్ ఎజాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రతి వార్డు తిరిగి పరిశీలిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఏ వార్డులో మొదటగా అభివృద్ధి పని చేపట్టాలో గ్రామసభలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామ అభివృద్ధి కొరకు వినియోగిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేటట్లు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## గంగ్వార్ గ్రామ సచివాలయంలో సర్పంచ్ గా పట్లోళ్ల సునీత రంగారెడ్డి, ప్రమాణ స్వీకారం



**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల పరిధిలోని గంగ్వార్ గ్రామ సచివాలయంలో సర్పంచ్ గా పట్లోళ్ల సునీత రంగారెడ్డి, ఉప సర్పంచ్ గా లక్ష్మీ అంజిలప్ప అదేవిధంగా వార్డు సభ్యులు సోమవారం బషీరాబాద్ మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచి అభ్యర్థి పట్లోళ్ల సునీత రంగారెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మీ అంజిలప్ప, మరియు వార్డు సభ్యులను అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పట్లోళ్ల సునీత రంగారెడ్డి మాట్లాడుతూ.. నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అందరికీ అమలు చేసే దిశగా కృషి చేసేస్తానని అన్నారు ఎటువంటి భేద భావాలు చూపకుండా అందరితో మమేకమై గ్రామ అభివృద్ధికి పాడుపడతానని అన్నారు గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకో వచ్చినట్లయితే ఆ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య సీనియర్ నాయకులు కె భీమ్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కే గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## బుర్రకాయల గూడెం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

### మాజీ జెడ్పిటిసి శివ శంకర్ గౌడ్





**అక్షర విజేత,గణపురం:** గణపురం మండలం బురకాయగూడెంను ఆదర్శ గ్రామంగా నూతన సర్పంచ్ తుమ్మల సంపత్ తీర్చిదిద్దాలని మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ అన్నారు. బుర్రకాయల గూడెం గ్రామ సర్పంచ్ గా తుమ్మల సంపత్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా విజయం సాధించారు. దీంతో మాజీ జెడ్పిటిసి ని సర్పంచ్ సంపత్ సాదరంగా పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిథిగా పిలవడంతో పెద్ద మనసుతో గ్రామానికి వెళ్లి నూతన సర్పంచ్ సంపత్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామ నూతన సర్పంచ్ సంపత్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలందరూ మాజీ జెడ్పిటిసి శాలువాలతో సన్మానించి తమకు సలహాలు సూచనలు అందించాలని కోరారు. మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ఉంటూ గ్రామ అభివృద్ధికి అందరూ పాటుపడాలని సూచించారు.చిన్న గ్రామపంచాయతీని అందరు కలిస్తే అభివృద్ధి పథంలో మండలంలో ముందంజలో తీసుకెళ్లవచ్చనాని అన్నారు. అలాగే బుర్రకాయల గూడెం గ్రామాన్ని నా రాజకీయ జీవితంలో మర్చిపోను అని, ఎప్పుడు ఏ సమస్య ఉన్న మీ వద్దకు వచ్చి సమస్య పరిష్కరించే వరకు పాటుపడతానని పేర్కొన్నారు. మీరందరూ నాపై చూపించే ఆదరాభిమానాలను ఇలానే చూపించాలని, మీకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని ఈ సందర్భంగా శివశంకర్ గౌడ్ నూతన పాలకవర్గం కు గ్రామస్తులకు సూచించారు. మంచి పరిపాలన చేస్తే ప్రజలు ఏనాడు మర్చిపోరని, మంచి ప్రజాసేవ పరిపాలన చేస్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దాట్ల హైస్కూల్ లో బాల చెలిమి గ్రంధాలయం ప్రారంభం



ఎచ్ ఎం. కృష్ణయ్య అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవం







**అక్షర విజేత, ఖమ్మం:** దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల, ఉపసర్పంచ్ మిడతపల్లి మధు మరియు వార్డ్ సభ్యులు గ్రామ పెద్దల చేతుల మీదుగా డా. వేదకుమార్ 40 వేల రూపాయిలతో మంజూరు చేసిన గ్రంధాలయాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం వస్తుందని, భవిష్యత్తులో ఉద్యోగం సంపాదించడానికి ఈ గ్రంధాలయం పని చేస్తుందని, చదువుకున్న పిల్లలు వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలు పొందాలని, పాఠశాల విద్యార్థులు రచనలు చేసే స్థాయికి తీసుకు వస్తున్న హెచ్ ఎం కొమ్మవరపు కృష్ణయ్యకు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ చేసారు. అనంతరం ఈ రోజు గణిత దినోత్సవంలో పాల్గొని గణిత సంబంధిత విషయాలను చక్కగా ముగ్గులుగా తీర్చిదిద్దిన విద్యార్థులకు సర్పంచ్ ఉపసర్పంచ్ ల చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. అనంతరం గణితం కు సంబందించిన క్విజ్ కార్యక్రమం గణిత ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ నిర్వహించి, హెచ్ ఎం చే గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. తరువాత హెచ్ ఎం అధ్యక్షతన జాతీయ గణితదినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ గణితం లో ముదుంటే ఏ విషయంలో ఐనా రాణిస్తారని, ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో గణితం ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో భాగంగా పిల్లల సాంస్కృతిక కార్యక్రమం లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న,విజయ్ కుమార్, రమేష్, సునీత,రామయ్య, సాయికుమార్, యాకస్వామి, మాధవి, రచిత, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పై కె సి ఆర్ చేసిన అసందర్భ అనుచిత వ్యాఖ్యలను ఖండించిన రాష్ట్రనాయకులు





**అక్షర విజేత ఖమ్మం:-** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది, ఈ సమావేశంలో తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అసత్యపు మాటలపై మండిపడ్డారు తెలంగాణ సెంటిమెంట్ అడ్డం పెట్టుకుని తెలంగాణ ప్రజలను అమరవీరులను బూటకపు మాటలతో పదేళ్లు మోసం చేసిందే కాక మళ్లీ మాయ మాటలు చెప్పి చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర పాలనలో లోపాలున్నాయనడం సిగ్గుచేటని అన్నారు, ఉమ్మడి పాలనలో తెలంగాణ లో డౌలప్ చెందిన నగరాలు ఇప్పటికీ చూస్తే చంద్రబాబు అభివృద్ధి ఏంటో తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుసు అని అన్నారు, బిఆర్ఎస్ నాయకులు ఇలా అసత్యపు మాటలు అనుచిత వ్యాఖ్యలు చేయబట్టే తమ పార్టీ తుడిచి పెట్టుకుపోయిందని, చంద్రబాబు పేరు ఎత్తందే మీ పార్టీ మనుగడ ఉండదని పదే పదే ఇలా ప్రెస్ మీట్ పెట్టి అబద్దాల మాటలు నిజం చేయాలని తెలంగాణలో తెలుగుదేశంపార్టీ ఉండొద్దని కుట్ర చేస్తున్నారని అన్నారు, ఈసారి 2028 సంవత్సరంలో తెలంగాణలో కూడా టీడీపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇకనైనా బూటకపు మాటలు అసత్యపు ప్రచారాలు మానుకొని నిజమైన ప్రతిపక్ష పార్టీ అసెంబ్లీ కి వెళ్ళి ప్రభుత్వంతో పని చేయించుకోనే పనిలో ఉండాలని హితవు పలికారు, అదేవిధంగా నిన్న ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా వారి అభిమానులు బైక్ ర్యాలీ చేసి డీజే పాటలతో సంబరాలు చేసుకునేది చేసుకోక తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చి జై జగన్ డౌన్ డౌన్ చంద్రబాబు అని నినాదాలు, వికృత చేష్టలు చేసిన సంగతి విధితమే.. దీనికి సంబంధించి తెలుగుదేశం పార్టీ నాయకులు అంతా కలిసి పాదయాత్రగా వెళ్లి ఎన్టీఆర్ సర్కిల్ లో బైఠాయించి రాస్తారోకో చేసి ఫిర్యాదు చేయడం జరిగింది, కావున టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎక్కడ రాజకీయ ఘర్షణలు పడవద్దని శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని సమన్వయం పాటించాలని అన్నారు. పోలీసులకు పిర్యాదు చేశాం కనుక చట్టం తనపని తాను చేసుకు పోతుందని తెలిపారూ.. ఈ పత్రికా సమావేశంలో జిల్లా నాయకులు కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, నాగండ్ల మురళి, వాసిరెడ్డి భాస్కరరావు, రాజేశ్వరి, మందపల్లి రజిని,

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత బయ్యారం :** జడ్ పిహెచ్ఎస్ బయ్యారం బాలుర పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జీవితం విజయాలను గౌరవించటానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటారు.ఆయన డిసెంబర్ 22 1887న తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించారు.డిసెంబర్ 2011లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది మరియు 2012లో దేశవ్యాప్తంగా మొదటి జాతీయ గణిత సంవత్సరాన్ని జరుపుకున్నారు.రామానుజన్ తీవ్ర పేదరికంలో పెరిగాడు.అయినప్పటికీ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన గణిత శాస్త్రజ్ఞులలో ఒకడు అయ్యాడు.గణితంలో తక్కువ అధికారిక విద్య ఉన్నప్పటికీ,గణిత విశ్లేషణ,అనంత శ్రేణులు,నిరంతర భిన్నాలు సంఖ్యా సిద్ధాంతంతో సహా అనేక రంగాలకు ఆయన అద్భుతమైన కృషి చేశారు.రామానుజన్ స్వతంత్రంగా సుమారు 3900 ఫలితాలు సిద్ధాంతాలను కనుగొన్నారు.వాటిలో చాలా వరకు ఆధునిక గణితాన్ని పునర్నిర్మించారు.ఆయన కృషి నేటికీ గణిత శాస్త్రజ్ఞులకు స్ఫూర్తినిస్తూనే ఉంది.గణిత సమస్యలను పరిష్కరించడంలో రామానుజన్ సామర్థ్యం ఆయనకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టింది.ఆయన ఆలోచనలు చాలా విప్లవాత్మకమైనవి,అవి 20వ శతాబ్దపు గణిత శాస్త్ర గమనాన్ని మార్చాయి.ముఖ్యంగా సంఖ్యా సిద్ధాంతంలో రామానుజన్ చేసిన కృషి ఇప్పటికీ అధ్యయనం చేయబడుతోంది.ఈ రంగంలో మరిన్ని పరిశోధనలు మరియు ఆవిష్కరణలకు దారితీసింది.జాతీయ గణిత దినోత్సవ వేడుకలు శ్రీ రామానుజన్‌ను గౌరవించడమే కాకుండా,గణితంలో భారతదేశ గొప్ప చరిత్రను కూడా గుర్తిస్తాయి.ప్రాచీన భారతదేశం గణిత శాస్త్రానికి గణనీయంగా దోహదపడింది,దశాంశ వ్యవస్థ అభివృద్ధి,సున్నా భావన మరియు బీజగణితం మరియు త్రికోణమితికి చేసిన కృషితో సహా ప్రతి సంవత్సరం,భారతదేశం అంతటా పాఠశాలలు మరియు కళాశాలలలో జాతీయ గణిత దినోత్సవాన్ని వివిధ విద్యా కార్యక్రమాలతో జరుపుకుంటారు,అదేవిధంగా పాఠశాలలో గణితానికి సంబంధించిన క్విజ్ కాంపిటీషన్లో ఫార్ములాస్ గణితనికి సంబంధించిన కార్యక్రమాలు జరిగాయి.సందర్భంగా గణిత ఉపాధ్యాయులైె లక్ష్మీనారాయణ,రామేశ్వరరావులను తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధనుంజయ్,బి సుధాకర్,బి రవీందర్,కొలిపాక శ్రీనివాస్, బి.లక్ష్మయ్య, హథిరామ్, ఆర్.వెంకటేశ్వర్లు, సునీత, విజయ, నజీమాలు పాల్గొన్నారు.

## శివంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రాజిపేట వెంకటేశ్వర్ ప్రమాణ స్వీకారం!







ముఖ్య అతిథులుగా తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రాజిపేట వెంకటేశ్వర్ మరియు ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం ను మరియు వార్డు సభ్యులు మెయ్యడి ముత్యాలు, ఇస్తారపు ప్రభావతి, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, కోవూరి యాదగిరి, శేరిపల్లి నరేష్, దేవన బోయిన బాలమణి, కోళ్ల కిషన్, కమలయ్య గారి మల్లేశ్వరి, కొడకంచి స్వాతి, రెడ్డిపల్లి సరూప, పెద్ద కోళ్ల విక్రము. వార్డు సభ్యులను శివంపేట గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కమలాద్రి చారి శివంపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందర ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మార్వో కమలాద్రి చారి సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ పాలకవర్గం సభ్యులను పూలదండలు వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా హాజరైనారు.అనంతరం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులను పూలదండలు వేసి శాలువతో ఘనంగా సన్మానం చేసి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఎటువంటి భేద భావాలు చూపకుండా అందరితో మమేకమై శివంపేట గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముదగళ్ల లక్ష్మీనరసయ్య, శివంపేట గ్రామ కార్యదర్శి రమాదేవి, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు శివంపేట గ్రామస్తులు తదితరులు ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందుగూడ గ్రామపంచాయతీలో ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని అందుగూడ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా పెందూర్ సునీత, ఉప సర్పంచ్‌గా కోవ అనసూయతో పాటు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెందూర్ సునీత మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, గ్రామ పటేల్, దేవరి, మహాజన్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు శివరాం, శ్రీరామ్, బలు, జాలిమ్ షావ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

### సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయులు



**అక్షర విజేత దేవరకద్ర : -** గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయులు తెలిపారు. దేవరకద్ర మండల పరిధిలోని జీనుగురాళ్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయులు, ఉప సర్పంచ్ నరహరి లను సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ కిషన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ లు ప్రమాణ స్వీకారం చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామంలోని ప్రతి ఒక్కరి సహాయ సహకారాలను తీసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయిలు, ఉప సర్పంచ్ నరహరిలు అన్నారు. సోమవారం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరితో ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్, నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన- చిలుక బాబు





**అక్షర విజేత వేములవాడ :** చందుర్తి మండలం అనంత పల్లి గ్రామంలో నూతన సర్పంచిగా చిలుక బాబు ఈరోజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఉప సర్పంచు శైలేంద్ర సుజాత అనిల్,స్వర్గం కిరణ్ ,కవంపల్లి కళ్యాణ్, జోగినిపెల్లి ప్రవీణ్ కంబాల సత్తయ్య, కంబాల లక్ష్మి మొగ్గయ్య ,అయిత0 లహరిశ్రీనివాస్,అయిత0,అంజయ్య మరియు మాజీ సర్పంచులు చిలుక లక్ష్మి, జువ్వాడి ప్రవీణ్ కుమార్,అయిత0 అంజయ్య, అయితే దేవేంద్ర గ్రామ కార్యదర్శి కవిత మరియు గ్రామ ప్రజలు యువకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# నూతన గ్రామ సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం






**అక్షర విజేత, కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో వివిధ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌లుగా మరియు ఉప సర్పంచ్ మరియు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ లు మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ లక్ష్మి పంచాయతీ కార్యదర్శి రఘ స్వామి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొని నూతన పాలక మండలికి అభినందనలు తెలిపారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాల కరపత్రాలు విడుదల

## టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షులు కే శంకర్



**అక్షర విజేత దేవరకద్ర : –** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాల కరపత్రాలను సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ ఆవరణలో దేవరకద్ర జి హెచ్ ఎం రామలింగం చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేయడం జరిగిందని టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షుడు కె. శంకర్ తెలిపారు. డిసెంబర్ 28, 29 తేదీలో జనగామ జిల్లాలో జరిగే రాష్ట్ర విద్యా సదస్సు, రాష్ట్ర కమిటీ సమావేశాలకు రాష్ట్ర మంత్రివర్యులు, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావరవి, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు పాల్గొంటారు. ఈ సదస్సుకు దేవరకద్ర మండలం లోని ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవరకద్ర మండల అధ్యక్షులు కే శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ (బాయ్స్) హై స్కూల్, దేవరకద్ర జిహెచ్ఎం రామలింగం, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.వేణుగోపాల్, మండల కోశాధికారి రవీంద్రప్ప, సభ్యులు నిత్యానంద స్వామి, జగన్నాథ్, పవన్ కుమార్, ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, రాజశేఖర్, పరమేశ్వర్, సుధాకర్, రాజశేఖర్ రెడ్డి, ప్రమీలారాణి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన కమలా బాయ్




**అక్షర విజేత :** చిన్నంబావి మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలలోబెక్కెం గ్రామ పంచాయతీ ప్రజల ఆశీర్వాదంతో నూతన సర్పంచుగా ప్రమాణస్వీకారం చేసిన బెక్కెం సర్పంచ్ గా కమలా బాయ్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఉప సర్పంచ్ జి శివుడు కు,వార్డు మెంబర్లకు, అందరికీ అభినందనలను తెలియజేస్తూ మీ అందరూ ప్రజా తీర్పును గౌరవిస్తూ గ్రామ అభివృద్ధి చెందడం కోసం మీ అందరి సహాయ సహకారాలు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామంలో ప్రజలు కోరిన ,సమస్యల పరిష్కారం కోసం గ్రామం అభివృద్ధి కోసం నిర్వహించే ప్రజా ఉద్యమాల్లో తోడుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ గోపాల్ , వార్డ్ మెంబర్లు ,గ్రామ నాయకులు , కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యాటక పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

## పర్యాటక ప్రదేశాల సమాచారం పై పోటీలు



**అక్షర విజేత, గణపురం:** పర్యాటకశాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ చేయడానికి ప్రోత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్లో అప్లోడ్ చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా రూపొందించిన పోస్టర్ ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐఏఎస్, జిల్లా అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి , జిల్లా టూరిజం అధికారి సి హెచ్ రఘు పర్యాటకపోస్టర్ ను ఆవిష్కరించారు. రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యం కల్పించే విధంగా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి వీక్ క్రాంతి వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా మూడు ఫోటోలు,60 సెకండ్ల వీడియో 100 పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జనవరి 5లోగా ఎన్ఫీల్డ్ పంపాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ వసతి తదితర వివరాలను తెలియజేయాలని సూచించారు 50,000 30,000 20,000 ఇస్తానన్నారు. పదిమందికి కన్సోలేషన్ బహుమతులు అంద చేస్తారు. సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో బహుమతులను ప్రధానం చేస్తారని తెలిపారు.

# బృంగి పాఠశాలలో నూతన గ్రంథాలయం మ్యాథ్స్ ల్యాబ్ ను ప్రారంభించిన మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిది :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని భ్రుంగీ పాఠశాల లో సోమవారం నూతన గ్రంథాలయం, మాథ్స్ ల్యాబ్ లను మాజీమంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు పాఠశాల కార్యదర్శి ఏ ప్రమీల, సాయి ప్రణయ్ విష్ణు ప్రియ అఖిల్ ఆశాజ్యోతి తో కలిసి ప్రాంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుకున్నందుకు గ్రంథాలయం అవసరం అనే సదుద్దేశంతో నూతన గ్రంథాలయాన్ని, ప్రాక్టికల్స్ చేసుకునేందుకు మాథ్స్ ల్యాబ్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి, శివప్రసాద్, రమాదేవి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

## సర్పంచ్ గా కముటం లావణ్య రాములు

## ఉప సర్పంచ్ గా గడ్డమీద పద్మ ఆంజయ్య

## వార్డు సభ్యులు




**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌గా కముటం లావణ్య,రాములు,ఉప సర్పంచ్ గా గడ్డమీది పద్మ, అంజయ్య నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,స్థానిక గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శు భాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ కమటం లావణ్య, రాములు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, వార్డు సభ్యులు నాగుల సాయికుమార్, కూస జ్యోతి, ఏనుగుల సుజాత, ఏనుగుల రాజశేఖర్, దొంతి అశోక్, దొంతి రవీందర్,కూసల అంజయ్య, పెద్ది మారుతి, రాగుల కనకవ్వ, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే బోయిన నరసింహారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులుశెట్టి రంగారావు



**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు.. మాజీ కౌన్సిలర్.. తను ఎక్కడ వుంటే గెలుపు అక్కడే అతనే మా వడ్డేబోయిన నరసింహారావు అన్న.. తను నమ్ముకున్న కాంగ్రెస్ జెండాను ఏనాడు వీడలేదు.. అందరి ఆప్త మిత్రులు మనందరి వాడు మన అన్న వడ్డేబోయిన నరసింహారావు అన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు మరియు అనంతుల నరసింహారావు.. నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు జన్మదిన శుభాకాంక్షలు.

# డిప్యూటీ ఎమ్మార్వో లేక ఎమ్మార్వోపై అధిక పని భారం



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలలోని తహసీల్దార్ కార్యాలయంలో గత మూడు నెలలుగా డిప్యూటీ ఎమ్మార్వో పోస్టింగ్ ఖాళీగా ఉండటంతో ఎమ్మార్వోపై పని భారం తీవ్రంగా పెరిగింది. గతంలో డిప్యూటీ ఎమ్మార్వోగా పనిచేసిన సత్యనారాయణ పదవీకాలం పూర్తవ్వడంతో ఆ పోస్టింగ్ ఖాళీ అయింది. అయితే ఆ స్థానాన్ని భర్తీ చేయడంలో ప్రభుత్వం మూడు నెలలుగా జాప్యం చేస్తూ పోస్టింగ్‌ను పెండింగ్‌లో ఉంచినట్లు తెలుస్తోంది.డిప్యూటీ ఎమ్మార్వో లేకపోవడంతో భూమి సంబంధిత దరఖాస్తులు, ధృవీకరణ పత్రాలు, ప్రజావినతులు, పరిపాలనా పనులన్నీ ఎమ్మార్వో ఒక్కడే నిర్వహించాల్సి వస్తోంది. దీనివల్ల కార్యాలయ పనులు ఆలస్యమవుతూ, ప్రజలు పదేపదే కార్యాలయానికి రావాల్సిన పరిస్థితి నెలకొంది.తక్షణమే డిప్యూటీ ఎమ్మార్వోను నియమించి ఎమ్మార్వోపై ఉన్న అధిక పని భారాన్ని తగ్గించి, ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అందుగూడ గ్రామపంచాయతీలో ఘనంగా ప్రమాణ స్వీకారణ కార్యక్రమం



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని అందుగూడ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారుల సమక్షంలో ప్రజాప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌గా పెందూర్ సునీత, ఉప సర్పంచ్‌గా కోవ అనసూయతో పాటు వార్డ్ మెంబర్లు తమ పదవుల బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సర్పంచ్ పెందూర్ సునీత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, గ్రామ పటేల్, దేవరి, మహాజన్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు శివరాం, శ్రీరామ్, బలు, జాలిమ్ షావ్ తదితరులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పత్లాపూర్ సర్పంచ్ గా పద్మిని ప్రమాణ స్వీకారం

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా నూతన సర్పంచ్



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని పత్లాపూర్ గ్రామ సర్పంచ్ గా పద్మిని, ఉప సర్పంచ్ గా రాజు, పాదకవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, గ్రామ మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సాధించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమస్య చిన్నదైనా, పెద్దదైన దానిని నిర్లక్ష్యం చేయనని, సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ప్రయత్నం చేస్తానన్నారు. గ్రామంలో తీసుకునే ప్రతి నిర్ణయం స్పష్టంగా ఉంటుందని, అవినీతి, వివక్షత పక్షపాతం లేకుండా పాలన చేస్తానన్నారు. ఈ గెలుపు నా వ్యక్తిగత విజయం కాదని ఇది గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి గుర్తింపన్నారు. నా విజయాన్ని కృషి చేసిన గ్రామ ప్రజలకు, సీనియర్ నాయకులు నాగ్నాథ్ పటేల్ కు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# పెద్ద శంకరంపేట మండలంలో కొలువుదీరిన గ్రామ పంచాయతీ పాలకవర్గాలు

## ప్రత్యేక పాలన నుంచి పల్లెలకు విముక్తి

## ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ సభ్యులు




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేటమండలంలోని 27 గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గాలు సోమవారం కొలువుదిరాయి. ఆయా గ్రామ పంచాయతీల ఆవరణలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి ఎమ్మార్వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజు గౌడ్, వార్డ్ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలక మండలిలను పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేట ప్రత్యేక అధికారి ఎమ్మార్వో శ్రీనివాస్ ను సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు.పేట సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకువెళ్లేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేట పంచాయతీ కార్యదర్శి వెంకట్ రాములు, నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ పార్టీలో లేకపోయినా నాపై నమ్మకంతో ఆశీర్వదించారు

## ఆ నమ్మకాన్ని వమ్ము చెయ్యను

## గ్రామానికి సేవకునిగా పనిచేస్తా

## సక్కరి రామాంజనేయులు



**అక్షర విజేత దేవరకద్ర : –** ఏ పార్టీలలో లేకపోయినప్పటికీ నాపై నమ్మకంతో నన్ను పెద్ద మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించారు. దేవరకద్ర మండల పరిధిలోని వెంకటాయ పల్లి గ్రామానికి చెందిన సక్కరి రామాంజనేయులు గ్రామంలో అన్ని పార్టీలు ఉన్నప్పటికీ ఏ పార్టీలో లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా నిలబడ్డ నన్ను గ్రామ ప్రజలు నమ్మకంతో పెద్ద మెజార్టీతో ఆశీర్వదించారు. మీ ఆశీర్వాదంతోనే నేడు సర్పంచ్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపడుతున్నానని ఈ పదవినీ గ్రామ ప్రజలు ఇచ్చిన నమ్మకంతో గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఒక గ్రామ సేవకునిగా గ్రామాభివృద్ధికి పనిచేస్తానని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సక్కరి రామాంజనేయులు తెలిపారు. అంతకుముందు పంచాయతీ సర్పంచ్ గా సక్కరి రామాంజనేయులు, ఉప సర్పంచ్ గా పింజారి మోహన్ లను పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం..

## ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు 50 కిలోలు బియ్యం పంపిణీ




**అక్షర విజేత, కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం చంద్రమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మౌటం కుమారస్వామి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు మృతుల కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకు ఎన్నికలతో సంబంధం లేకుండాసాయం చేస్తూ అండగ నిలబడుతున్నాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు మౌటం రాకేష్, బండి వంశీ,మౌటం చరణ్, మౌటం రాము, గోనెల రాజ్ కుమార్, మౌటం చరణ్, బైరి సుమంత్, మౌటంప్రశాంత్, మౌటం గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మ్యాకల స్వర్ణలత, సురేందర్ రెడ్డి




**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన మ్యాకల స్వర్ణలత, సురేందర్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ మరియు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ మ్యాకల స్వర్ణలత, సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్, గ్రామ కార్యదర్శి గౌతమ్, కారోబార్ మెట్టు వెంకటరెడ్డి, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొని నూతన పాలక మండలికి అభినందనలు తెలిపారు.

# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

సభ్యులందరి సహకారం చాలా అవసరం

కామారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన చించేంటి శంకరమ్మ



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడా సర్పంచ్ గా చించేట్టి శంకరమ్మ, ఉప సర్పంచ్ గా శివరాజ్ గౌడ్, వార్డు మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గ్రామ సర్పంచ్ చించెట్టి శంకరమ్మ మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో చర్చించిన అనంతరం ఏ నిర్ణయమైనా తీసుకుంటామని అన్నారు. గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలందరము కలిసి నిర్ణయం తీసుకొని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుచుకుందామని అన్నారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ పనులు, అర్హులకు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు.పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి గూడ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్లాపూర్ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన జంగం వీరయ్య

సర్పంచ్ జంగం వీరయ్యను సన్మానించిన

మాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య



**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం అల్లాపూర్ (బి) గ్రామపంచాయతీ బీఆర్ఎస్ అభ్యర్థి జంగం వీరయ్య సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ అధికారి సమక్షంలో సర్పంచ్ వీరయ్య, ఉప సర్పంచ్, కే మహేష్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు మాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య నూతన సర్పంచ్ వీరయ్యను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ జంగం వీరయ్య మాట్లాడుతూ .. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలివారీగా పరిష్కారం చేస్తానని అన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మంత్రుల ఎమ్మెల్యేల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కె.మహేష్, వాటర్ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన నల్లగుంట పాలకవర్గం.....

నల్లగుంట గ్రామ సర్పంచ్ గా భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ ఉప సర్పంచ్ గా

మోరే లింగస్వామి......









**అక్షర విజేత, వెంకటాపూర్ (రామప్ప) :** వెంకటాపూర్ మండలం లోని నల్లగుంట గ్రామంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా మొదట గ్రామ సర్పంచ్ గా భూక్య శ్రీదేవి శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం ఉపసర్పంచ్ గా మోరే లింగస్వామి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. తదినంతరం వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. మొదటి వార్డు అంబటి యశోద,రెండోవ వార్డు దాసరి రమేష్,మూడో వార్డు మందల సృజన, నాలుగోవ వార్డు పొనగంటి రవి,ఐదోవ వార్డు భూక్య సదర్ సింగ్, ఆరోవ వార్డు బానోత్ కవిత, ఏడో వార్డు తంగళ్ళపల్లి శ్రీధర్,ఎనిమిదోవ వార్డు ఇటికాల సుమలత,పదోవ వార్డు పిన్ రెడ్డి రమణారెడ్డి వార్డు మెంబర్లు గా ఎంపీడీవో రాజు ఆధ్వర్యంలో పాలకవర్గం మొత్తం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. తదినంతరం గ్రామ మొదటి సమావేశం గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.మొదటి సమావేశం లో నాలుగోవ వార్డు కు సిసి రోడ్డు పనులకు చేయుటకు సర్పంచ్ మొదట తీర్మానం చేయడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ గ్రామ మాజీ సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి కి మరియు వైస్ ఎంపీపీ మునిగంటి తిరుపతి రెడ్డి కి ఘనంగా సన్మానించడం జరిగింది.గ్రామ సర్పంచ్ గ్రామ ప్రముఖులకు,నాయకులకు ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని గ్రామంలోని ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించడం కోసం కృషి చేస్తానని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకరణ మహోత్సవము అంగరంగ వైభవంగా తిలకించడం జరిగింది.

# నూతన సర్పంచ్ పొన్నగంటి చైతన్య రాజ్ మరియు ఉప సర్పంచ్ జవహర్లాల్ శాలువాతో సన్మానం చేసిన

నూనె ముంతల గూడెం గ్రామ ప్రజలు





**అక్షర విజేత రఘునాథ్ పల్లి :** రఘునాథ్ పల్లి మండలంలోని అశ్వరావు పల్లి గ్రామం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు శాలువాతో సన్మానం చేసిన నూనె ముంతల గూడెం గ్రామ ప్రజలు. మీరు ఈ పదవిని స్వీకరించడం ద్వారా మన గ్రామ అభివృద్ధి కి కృషి చేయడానికి మీకు లభించిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని మేము నమ్ముతున్నాము. రాబోయే మీ పాలనలో మీరు అద్భుతమైన మార్పులు తీసుకురావాలని గ్రామ ప్రజలందరినీ అభివృద్ధి మార్గంలో నడిపించాలని మేము ఆకాంక్షిస్తున్నాను మీరు చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నా. దీనికి హాజరైన నూనె ముంతల లక్ష్మీనారాయణ సంతోష్ పరుషాములు యాదగిరి రమేష్ సతీష్ బాలయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు

రామినేని వెంకటేశ్వర్లు(=ఎ)



**అక్షరవిజేత సికింద్రాబాద్ :** గ్రామ ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చే విధంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది నేడు పదవి బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయుటిఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు, పురగిరి క్షత్రియ పెరికకుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(%=ఎ%) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... ప్రజల నమ్మకంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు, గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన దిశగా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు

# సమ్మక్క-సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి:

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి






**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి:** జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌సమ్మక్క జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. జిల్లాలో సమ్మక్క-సారలమ్మ జాతర జరిగే ప్రదేశాల్లో అధికారులంతా సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. జాతర ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలని, హైమాస్ లైట్ లు భారీ కేడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు జాతర ప్రాంతాల్లో నీటి వసతి కల్పించాలని తెలిపారు. మునిసిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది జాతర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇప్పటికప్పుడు చెత్తాచెదారం సేకరించాలని ఆదేశించారు. తాత్కాలికంగా కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు అమర్చాలని, జాతర ప్రాంతంలోని మట్టి రోడ్లపై దుమ్ము రాకుండా స్ప్రింకర్ ద్వారా నీటిని చల్లే ఏర్పాట్లు చేయాలని అన్నారు. రేకుర్తి జాతర ప్రాంతంలో జాతర జరిగే రోజుల్లో ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటి నీరు విడుదల చేయాలని అన్నారు. ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. జాతర జరిగే రోజుల్లో 108 వాహనం, మందులు, డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, విద్యుత్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, మున్సిపల్ తదితర శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. జాతర సమయాల్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరలో ఆపదమిత్ర వాలంటీర్ల సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. జిల్లాలో 21 చోట్ల సమ్మక్క జాతర ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రేకుర్తి, హుజురాబాద్, కేశవపట్నం, వీణవంక, జూపాక, చల్లూరు, చింతకుంట, హౌసింగ్ బోర్డ్ కాలనీలలో జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకు తగిన విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో పార్కింగ్ కు ప్రత్యేక స్థలం కేటాయించాలని సూచించారు. ముఖ్యంగా మెడికల్, ఫైర్ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సుప్రియ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం,గ్రామాల అభివృద్ధికి జోడెద్దుల్లా పని చేయండి

మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరు కావడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేండున్నరేళ్లలో మళ్లీ కేసిఆర్ సర్కారు వస్తుంది,ప్రజల సంక్షేమం గ్రామాల అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు అభివృద్ధి, సంక్షేమం కోసం జోడెద్దుల్లా పని చేయాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు, ఈ సందర్భంగా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డితో కలిసి ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట సర్పంచ్ కముటం లావణ్య, ఓబులాపురం సర్పంచ్ వికృతి స్నేహ, కిష్టాపూర్ సర్పంచ్ జక్కుల మల్లవ్వ, కందికట్కూర్ సర్పంచ్ చింతపల్లి విజయమ్మ, పొత్తూరు సర్పంచ్ పట్నం అశ్విని, గాలిపల్లి సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, వంతడుపుల సర్పంచ్ మడ్కడి లావణ్య, గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మీ, ఆరేపల్లి సర్పంచ్ మరిజె మోహన్ రావు, తాళ్ళల్లపల్లి సర్పంచ్ మీసాల కనకరాజు, సోమారం పేట గ్రామ వార్డు సభ్యులను శాలువాలు,మెమోంటోలతో సన్మానించారు.ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గములో బీఆర్ఎస్ బలపర్చిన 72 మంది అభ్యర్థులు సర్పంచ్ లుగా ఎన్నికయ్యారని అన్నారు.రాబోయే జడ్పీటీసి,ఎంపీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయం సాదిస్తారని అన్నారు,మానకొండూర్ నియోజకవర్గములో కాంగ్రెస్ రెండవ స్థానంలో ఉందన్నారు,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సొంత గ్రామం పచ్చునూర్ లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి 5వ స్థానంలో నిలిచాడని అన్నారు,క్యాంపు కార్యాలయం ఉన్న మహాత్మనగర్ లో కూడా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి ఓటమి చెందాడని అన్నారు,గ్రామాల్లో సర్పంచ్ లు ప్రజలకు అందుబాటులో ఉండి కష్ట, సుఖాల్లో పెద్దన్న పాత్ర పోషించాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ రవిందర్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ వేణురావు, కముటం రాములు, సిద్ధం శ్రీనివాస్, బిల్లవేని పర్శరాం, సీనియర్ నాయకులు కెవిఎన్ రెడ్డి, ఆరే కొమురయ్య, దేవేందర్ రెడ్డి, ర్యాగటి రమేష్, బుర్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండలంలో సర్పంచ్ ల ప్రమాణస్వీకారం-బాధ్యతల స్వీకరణ









సర్పంచ్ లతో ప్రమాణస్వీకారం చేయించిన అథరైజ్డ్ అధికారులు

మొదటి సమావేశం నిర్వహించిన గ్రామ పంచాయతీలు

కొత్త పంచాయతీ పాలకవర్గంతో కలకలలాడిన కార్యాలయాలు

అంగరంగవైభవంగా ప్రమాణస్వీకారోత్సవాలు

**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు సోమవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రమాణస్వీకారం చేశారు. మండలంలోని 40 గ్రామ పంచాయతీలలో అథరైజ్డ్ అధికారులు సర్పంచ్ ల చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కొత్త పాలకవర్గంలతో మొదటి పంచాయతీ సమావేశాలను నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. పాపన్నపేట సర్పంచ్ గా లింగంపేట పావణి నరేందర్ గౌడ్, కొత్తపల్లి సర్పంచ్ గా కుమ్మరి పద్మ జగన్నాథం, దౌలాపూర్ సర్పంచ్ గా రేషబోయిన అంజయ్య, ముద్దాపూర్ సర్పంచ్ గా పిట్ల నాగరాజు, ఆరెపల్లి సర్పంచ్ గా రజిత రాజశేఖర్, ఎనికెపల్లి సర్పంచ్ గా యాదగిరి, సీతానగర్ సర్పంచ్ గా పావగారి రేణమ్మ, చీకోడ్ సర్పంచ్ గా బెస్త బాలయ్య, కొత్తలింగాయపల్లి సర్పంచ్ గా బంజ శ్రీశైలం, అర్కెల సర్పంచ్ గా బేగరి శ్రీనివాస్, కుర్తివాడ సర్పంచ్ గా చెట్టు క్రింది శ్రీధర్, ధాక్యాతండా సర్పంచ్ గా గుగులోత్ స్వప్న, అబ్లాపూర్ సర్పంచ్ గా నీరుడి వెంకటేశం,ఎల్లాపూర్ సర్పంచ్ గా పుట్టి శేఖర్, గాంధారిపల్లి సర్పంచ్ గా పాశం సిద్ధిరాంరెడ్డి, నర్సింగరావుపల్లి సర్పంచ్ గా శంకర్ నాయక్, నాగసానిపల్లి సర్పంచ్ గా దండెం సుశీల, పాతలింగాయపల్లి సర్పంచ్ గా నిమ్మలగారి సిద్ధప్ప, జయపురం సర్పంచ్ గా మేడిద అనసూజ, శేరిపల్లి సర్పంచ్ గా గుండుకాడి అనిత, రాజ్యాతండా సర్పంచ్ గా లునావత్ గణేష్ నాయక్, పొడిచన్ పల్లి తాండా సర్పంచ్ గా బుజ్జిబాయి, పొడిచన్ పల్లి సర్పంచ్ గా వెంకటయ్య, గాజుల గూడెం సర్పంచ్ గా సాతేల్లి మానెమ్మ, శానాయిపల్లి సర్పంచ్ గా సాయాన్నోళ్ల మంగమ్మ, తమ్మాయిపల్లి సర్పంచ్ గా ధారావత్ సక్రు, కొంపల్లి సర్పంచ్ గా జూకంటి పాపయ్య, అన్నారము సర్పంచ్ గా గంబ రాణి, మిన్పురు సర్పంచ్ గా ఆగం సృజన, రామతీర్థం సర్పంచ్ గా కయ్యం సాయి రెడ్డి, నార్సింగ్ సర్పంచ్ గా ధారబోయిన మల్లేశం, బాచారం సర్పంచ్ గా సొంగ పవిత్ర దుర్గయ్య, చిత్రియాల సర్పంచ్ గా బైరి సురేష్, కోడుపాక సర్పంచ్ గా గౌరీరాజు పంకజ కాశీనాథ్ రావు, యూసుఫ్ పేట సర్పంచ్ గా అమ్మరెడ్డిగారి అణితనరెందర్ రెడ్డి, మల్లంపేట సర్పంచ్ గా పుట్టి పద్మారమేష్, కందిపల్లి సర్పంచ్ గా పుట్టి భాగ్య ఎల్లయ్య,అమిర్యా తాండా సర్పంచ్ గా లూనావత్ కిషన్, లక్ష్మీనగర్ సర్పంచ్ గా కన్నెగంటి విజయదుర్గ, నామాపూర్ సర్పంచ్ గా గణాజిగారి బ్యాతమ్మ లు ప్రమాణస్వీకారం చేశారు. ఆయా గ్రామ పంచాయతీలలో ప్రజల సమక్షంలో సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు-వార్డ్ సభ్యులు ప్రమాణస్వీకారం-ప్రతిజ్ఞలు చేశారు. కొత్తగా పంచాయతీలలో కొలువుదీరిన పాలకవర్గాలకు ప్రజలు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. గెలిపించిన ఓటరు మహాశయులకు,ప్రజలకు సర్పంచ్ లు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణస్వీకారోత్సవాల్లో సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచుల ప్రమాణ స్వీకారం







సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యుల పదవి బాధ్యతలు.

ప్రమాణమే, ప్రమాణ స్వీకారం.

కొత్త సర్పంచుల కు గ్రామ పంచాయతీ సమస్యలతో స్వాగతము.

సమగ్ర గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం.సర్పంచ్ రాథోడ్ లక్ష్మీబాయి, గోవింద్ రావు, ఉప సర్పంచ్ రాథోడ్ జ్ఞాన్ దేవ్.

**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:**ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గులాబ్ తండా గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాథోడ్ లక్ష్మీబాయి గోవింద్ రావు, ఉప సర్పంచ్ రాథోడ్ జ్ఞాన్ దేవ్ తో పాటు వార్డు సభ్యులు ప్రత్యేక అధికారి సమక్షంలో, ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన, ఈ కార్యక్రమం గ్రామ ప్రజల హర్షాతిరేకాల మధ్య అత్యంత ఉత్సాహంగా జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి, గులాబ్ తండా గ్రామానికి చెందిన, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, యువత, గ్రామ పెద్దలు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన, రాథోడ్ లక్ష్మీబాయిని మహిళలు పూలమాలలతో సత్కరించి, హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు నూతన పాలకవర్గంపై విశ్వాసం.

**గ్రామాభివృద్ధిపై ప్రజల్లో నెలకొన్న ఆశలు, నమ్మకాలను**

ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం సాగింది. ప్రజల విశ్వాసంతో ఎన్నికైన నూతన పాలకవర్గం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలదని గ్రామస్తులు, అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మహిళా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టడం గులాబ్ తండా గ్రామానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. అభివృద్దే ధ్యేయంగా పాలన. ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ లక్ష్మీబాయి గోవింద్ రావు మాట్లాడుతూ, గులాబ్ తండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే,తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో అంతర్గత రహదారుల అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ప్రతి వీధిలో వీధి దీపాల ఏర్పాటు, చెత్త సేకరణ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. గ్రామాన్ని స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. విద్య, ఆరోగ్యం, సంక్షేమం, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని లక్ష్మీబాయి తెలిపారు. అలాగే గ్రామంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పారదర్శక పాలన కొనసాగిస్తామని, పింఛన్లు, ఇళ్ల పథకాలు, రైతు సంక్షేమ పథకాలు, మహిళా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

**మహిళలు, యువతకు పెద్దపీట**

మహిళల అభివృద్ధికి స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడం, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సర్పంచ్ తెలిపారు. యువతను గ్రామాభివృద్ధిలో భాగస్వాముల్ని చేసి, గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని అన్నారు.

**సమిష్టి కృషితో అభివృద్ధి**

ఉప సర్పంచ్ రాథోడ్ జ్ఞాన్ దేవ్ మాట్లాడుతూ, సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ గ్రామాభివృద్ధిని వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామపంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. వార్డు సభ్యుల హామీ, వార్డు సభ్యులు మాట్లాడుతూ, తమ తమ వార్డుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పూర్తి బాధ్యత తీసుకుంటామని, ప్రజల సమస్యలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేయిస్తామని తెలిపారు. ప్రజల సహకారం ఉంటే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

**గ్రామ ప్రజల పాల్గొనడం,**

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు, యువకులు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు. నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో గులాబ్ తండా గ్రామం మరింత అభివృద్ధి చెందాలని గ్రామస్తులు, యూత్ మెంబర్స్, ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం పరస్పర అభినందనలు, శుభాకాంక్షలతో ముగిసింది.

# ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

### భవిత గణిత శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి: శరత్ కుమార్ (ప్రధానోపాధ్యాయులు)





**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** సాత్నల, ప్రాథమికోన్నత పాఠశాల జామిని లో ఘనంగా గణిత దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి జరుపుకున్నారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతు శ్రీనివాస రామానుజన్.. 13ఏళ్లకే త్రికోణమితి థియరీలను రాసిన మేధావి అని అన్నారు. మహా మేధావులకు మాత్రమే సాధ్యమయ్యే సమస్యలను అలవోకగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి, ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ మని ఆయన తెలియజేశారు. 20వ శతాబ్దపు మేటి ప్రపంచ గణిత శాస్త్రవేత్తల్లో ఒకరుగా రామానుజన్ గుర్తింపు పొందినారు అని అన్నారు. క్లిష్టమైన త్రికోణమితి సిద్ధాంతాలను ఔపోసపట్టిన దేశం గర్వించదగ్గ మేధావి.లి అని అన్నారు. చిన్న వయసులో అసాధారణ ప్రతిభతో ఔరా అనిపించుకున్న రామానుజన్. ప్రస్తుతం ప్రపంచం అనుసరిస్తున్న దశాంశమాన పద్ధతిని వేల సంవత్సరాల కిందటే భారతీయులు వినియోగించారు. మూడో శతాబ్దానికి ఈ పద్ధతి వినియోగంలో ఉంది.అని అన్నారు.అయితే, భారతీయులు దీన్ని ఎలా ఆవిష్కరించారో తెలియదు కానీ నిర్దిష్టమైన గణిత విధానాన్ని మాత్రం రూపొందించారు. ప్రపంచమంతా ఇప్పుడు వినియోగిస్తున్న 1 నుంచి 9 వరకు అంకెలతో పునాదులేసి ఆ తరువాత కొత్తగా సున్నా(0)ను సైతం కనుగొని గణిత ప్రపంచాన్ని ఒక మలుపు తిప్పారు. అప్పటి వరకు చుక్కానీలేని నావలా ఉన్న గణితానికి భారతీయులు సున్నాను కనిపెట్టి కొత్త రూపునిచ్చారు. తొలిసారి శూన్య భావనకు ఒక అంకెను ఆవిష్కరించిన భారతీయులు ప్రపంచ గణితాన్ని కొత్తపుంతలు తొక్కించారు.అని అన్నారు ఇక, 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్.తమిళనాడులో ఈరోడ్‌లోని కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్ దంపతులకు 1887 డిసెంబరు 22 న రామానుజన్ జన్మించారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించారు. పదమూడేళ్లకే ఎస్ఎల్ లోనీ త్రికోణమితిపై రాసిన పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాదు తను సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించారు.అని అన్నారు జీఎస్ కార్ రచించిన సినాప్సిస్ ఆఫ్ ప్యూర్ మ్యాథ్‌మెటిక్స్ అనే పుస్తకం శ్రీనివాస రామానుజన్‌లోని ప్రతిభను బయటకు తీసుకొచ్చింది. అందులోని ఆల్జీబ్రా, అనలిటికల్ జామెట్రీ లాంటి విషయాలకు సంబంధించిన 6,165 సిద్ధాంతాలను నిరూపించడానికి పెద్ద పెద్ద ప్రొఫెసర్లు సైతం నానా తంటాలు పడేవారు ఆని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్ళు జ్యోతి, జయశ్రీ,లక్ష్మణ్, గంగన్న, పెంటపర్తి ఊశన్న, మూనాహిద్, పోచ్చిరాం, మరియు హిందు, యశోద, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నూతన సర్పంచ్ ల ప్రమాణస్వీకారం

### గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం సర్పంచ్ లు







**అక్షర విజేత దేవరకద్ర : -** దేవరకద్ర మండలంలో అట్టహాసంగా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు ప్రమాణస్వీకారం చేశారు. దేవరకద్ర మండల పరిధిలోని గద్దె గూడెం సర్పంచ్ మంగమ్మ, కోయిల్ సాగర్ సర్పంచ్ సందప్ప, పెద్ద రాజమూర్ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, అడగజిల్లాపూర్ సర్పంచ్ చిన్న రాజమూర్ సర్పంచ్, లక్ష్మీ పల్లి సర్పంచ్ పి అరుణ, బసాయపల్లి సర్పంచ్ శివకుమార్, గుడిబండ సర్పంచ్ నర్సింలు, బిఆర్ఎస్ ఉప సర్పంచ్ ఆంజనేయులు, గోపనపల్లి సర్పంచ్ బాల్ రాజ్, డోకూర్ సర్పంచ్ శ్రీనివాసులు, గురకొండ సర్పంచ్ ఉషనప్ప, బస్వాపూర్ సర్పంచ్, బిఆర్ఎస్ ఉపసర్పంచ్, నర్లో నికుంట్ల సర్పంచ్, తదితర గ్రామాలలో నూతన గ ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పదవిని బాధ్యతగా తీసుకొని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. "పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం గ్రామానికి సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసే గొప్ప అవకాశం నాకు రావడం నా జీవితంలో అత్యంత గౌరవంగా భావిస్తున్నాను. అఖండ మెజార్టీతో నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ నమ్మకం నా మీద పెట్టిన బాధ్యత. ఈ బాధ్యతను నేను మాటలతో కాదు, పనులతో నిరూపిస్తాను. నేను ఎల్లవేళలా ప్రజల పక్షాన ఉంటాను. మీ మధ్యే ఉంటాను. మీ సమస్యలు వింటాను. మీ బాధలు, అవసరాలు నాకు తెలుసుకుంటాను సర్పంచ్ పదవి నాకు అధికారం కాదు, సేవ చేసే అవకాశం. ఈ పదవిని నేను గౌరవంగా, నిజాయితీగా నిర్వహిస్తాను. మీరు ఇచ్చిన ప్రతి ఓటుకు న్యాయం చేస్తాను. గ్రామ అభివృద్ధి అనేది ఒంటరి నిర్ణయాలతో జరగదు. ప్రతి విషయాన్ని ప్రజలతో చర్చించి, గ్రామ అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతల ప్రకారం ముందుకు తీసుకెళ్తాను. గ్రామానికి ఏ పని అవసరమో, ఏ పని ముందు చేయాలో ప్రజల అభిప్రాయాలతోనే నిర్ణయిస్తాను. ఎలాంటి పనైనా పారదర్శకంగా జరుగుతుంది. ప్రతి రూపాయి గ్రామ అభివృద్ధికే ఖర్చవుతుంది.తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు, విద్యుత్ సమస్యలు, గ్రామ మౌలిక సదుపాయాలపై నేను ప్రత్యేకంగా దృష్టి పెడతాను. సుస్య చిన్నదైనా, పెద్దదైనా దాన్ని నిర్లక్ష్యం చేయను. సమస్య పరిష్కారం అయ్యే వరకు నా ప్రయత్నం ఆగదు. గ్రామంలో ప్రతి ఇంటికీ అవసరమైన సదుపాయాలు అందేలా కృషి చేస్తాను. గ్రామంలో తీసుకునే ప్రతి నిర్ణయం స్పష్టంగా ఉంటుంది. ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తాను. అవినీతి, వివక్ష, పక్షపాతం లేకుండా పాలన సాగుతుంది. నా పాలనలో న్యాయం, నిజాయితీ మాత్రమే కనిపిస్తాయి. ప్రజలు నేరుగా తమ సమస్యలు చెప్పుకునే విధంగా నేను అందుబాటులో ఉంటాను. ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకం గ్రామానికి పూర్తిస్థాయిలో అందేలా నేను బాధ్యతగా పనిచేస్తాను. అర్హులైన వారికి హక్కులు అందేలా పర్యవేక్షణ చేస్తాను. ఎవరికైనా అనవసరంగా ఇబ్బంది కలగకుండా, ప్రతి పని సులభంగా జరిగేలా చర్యలు తీసుకుంటాను. గ్రామ పరిశుభ్రతపై నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాను. గ్రామం శు భ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటుంది. ప్రతి వీధి, ప్రతి ప్రాంతం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటాను. ఇది కేవలం నా పని కాదు, గ్రామ అభివృద్ధిలో భాగంగా నేను తీసుకునే బాధ్యత. వీఈ గెలుపు నా వ్యక్తిగత విజయం కాదు. ఇది గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి గుర్తింపు. ఈ నమ్మకాన్ని నేను జీవితాంతం గౌరవిస్తాను. మాటిచ్చిన పనిని తప్పకుండా పూర్తి చేస్తాను. మీ ఆశీర్వాదంతో, మీ సహకారంతో అన్నారం గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తాను. మీరు నన్ను నమ్మినట్లే, నేను మీ నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తాను. ఈ రోజు నుంచి నా ప్రతి అడుగు అన్నారం గ్రామ అభివృద్ధికోసమే ఉంటుంది. ఈ సందర్భంగా ప్రమాణస్వీకారంలో గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యాపలపాయ తండా గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం

### కేతావత్ నీల మాకట్ లాల్





**అక్షరవిజేత, దేవరకొండ :** అధ్యక్షత వహించిన స్పెషల్ ఆఫీసర్ జాన్సన్ గ్రామ సెక్రెటరీ విక్రమ్ ధన్యవాదములు తెలుపుతూ నూతన సర్పంచ్ కు పూల గుత్తి అందించి శాలువాతో సత్కరించారు సర్పంచ్ నీల మాకట్లాల్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన యాపలపాయ తండా గ్రామ పెద్దలకు ముఖ్యంగా ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు గ్రామ మద్దతుదారులకు, యువతకు గ్రామ ప్రజానీకానికి పేరు పేరు నా ధన్యవాదాలు తెలియజేస్తూ దేవరకొండ శాసనసభ్యులు నేనవత్ బాలు నాయక్ సహకారంతో గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో నడుపుతాను అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు స్నేహితులు బంధువులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# పి. జైపాల్ రెడ్డి అనే నేను...

### కొలువుదీరిన క్యాద్గిరా గ్రామపంచాయతీ కార్యవర్గం

### సర్పంచ్ ,ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు సన్మానం, శుభాకాంక్షలు





**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం లోని క్యాద్గిరా గ్రామపంచాయతీ నూతన కార్యవర్గం సోమవారం కొలువు దీరింది. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎండి కాశీం పాషా, వార్డ్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు తెరాస గ్రామ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కాశీం పాషా అనే నేను గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ఎలాంటి లాపాపేక్ష లేకుండా నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మరోవైపు ఇదే క్రమంలో వార్డు సభ్యులు కూడా తమ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కాసిం పాషా, వార్డు మెంబర్లను మాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రామస్తులు పలువురు ప్రజా నాయకులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవాజ్ రెడ్డి, మల్ రెడ్డి, బంటు రాజు సాయప్ప, సూర్యకాంత్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏసీపీతో సహా సీఐ, ఎస్ఐలు సస్పెండ్



**అక్షర విజేత: హన్మకొండ :** గతంలో వరంగల్ ఏసీపీ గా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్ఐ విఠల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే సమయంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లుగా ఫిర్యాదురావడంతో దీనిపై విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ డీజిపి ఉత్తర్వులు జారీ చేశారు.

# జర్నలిస్టు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### టీ డబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ తీర్మానం..

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కోరిన టిడబ్ల్యూజేఎఫ్..



**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ :** టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడో మహాసభ ఇటీవల నిర్వహించింది. ఆ మహాసభలో చేసిన తీర్మానాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి అందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎక్రిడీటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. జర్నలిస్టులకు మెడికల్ హెల్త్ కార్డులు అందించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు అన్ని విద్యాలయాల్లో ఉచితంగా విద్యని అందివ్వాలని డిమాండ్ చేశారు.టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న 700 మంది జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని వాగ్దానాలు నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా జిల్లా ప్రెస్ క్లబ్ కు నియోజకవర్గాల్లో ప్రెస్ క్లబ్ లకు ప్రభుత్వం స్థలాలు కేటాయించి, భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా కమిటీలు వేయాలని అన్నారు. మేడ్చల్ జిల్లా కార్యదర్శి బానోతు రవి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న జర్నలిస్టుల అందరి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులు అందరూ ఏకమై జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిడబ్ల్యూజేఎఫ్ చేసే కార్యక్రమాల్లో కలిసి రావాలని కోరారు.మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జి రోజా రాణి కోరారు. మహిళా జర్నలిస్టులపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా ట్రోలింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేంద్ర, బాలు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాంబాబు, బి నరేందర్, జిల్లా సహాయ కార్యదర్శులు సింగం రాజు, ఐ సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి పాండు గౌడ్, బి రజినీకాంత్ గౌడ్, ఎన్ శ్రీనివాస్ రెడ్డి, కే మహేందర్, పి వి దుర్గాప్రసాద్, సహదేవ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన మునగపాటి నవీన్ వార్డు సభ్యులు





**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతలుగా స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే . ఇందులో భాగంగా ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రమాణ స్వీకారం చేశారు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు అందరూ ప్రమాణ స్వీకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది . మహేశ్వరం మండల కేంద్రంలో ని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులు అందరిని ప్రత్యేక అధికారి ఎంపీడీవో శైలజ రెడ్డి, హాజరై వీరిని ప్రమాణస్వీకారం చేయించారు . ఈ సందర్భంగా సర్పంచి గా ఎన్నికైన మునగపాటి నవీన్ ప్రమాణం చేస్తూ శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని, భారతదేశ సార్వ బౌ మత్వం, ఏకత్వన్నీ కాపాడుతానని, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 దాని కింద రూపొందించిన నియమా నిబంధన ప్రకారం, నా విధులు బాధ్యతలు భయము పక్షపాతము లేకుండా నిష్పతతో నిజాయితీతో నిర్వహిస్తానని ప్రమాణం చేశారు . అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలోని భారీ ర్యాలీతో సర్పంచ్ గ మునగపాటి నవీన్ గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.అంతేకాకుండా గ్రామప్రజలందరూగెలిపించినందుకు వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉంటానని తెలిపారు. మహేశ్వరం గ్రామాన్ని మన అందరం కలిసి చక్కదిద్దుకొని అభివృద్ధి చేసుకుందామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు. గ్రామ వార్డు సభ్యులందరూ, పంచాయతీ కార్యదర్శి , గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు .

# కేసీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన తెలంగాణ టీడీపీ నాయకులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ప్రాంతీయ విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారనీ తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తీవ్ర విమర్శలు చేశారు. హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు నాయుడిని లక్ష్యంగా చేసుకుని కేసీఆర్ వ్యాఖ్యలు చేయడం రాజకీయ లబ్ధి కోసమేనని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చంద్రబాబు నాయుడు మూడు సార్లు లేఖలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ మహబూబ్‌నగర్ జిల్లాకు ఏమి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జడ్పీటీసీ, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ%-%ఆంధ్రప్రదేశ్ మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అనంతరం రాష్ట్ర పార్టీ మాజీ అధికార ప్రతినిధి నెల్లూరి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ టీడీపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అపెక్స్ కమిటీలో 299 టీఎంసీల ఒప్పందంపై కేసీఆర్ ఎందుకు సంతకాలు పెట్టారో వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పార్టీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి కార్యక్రమాలతో చంద్రబాబు నాయుడు విజనరీ నాయకుడిగా గుర్తింపు పొందారని, అలాంటి నేతపై విమర్శలు చేయడానికి కేసీఆర్‌కు అర్హత లేదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ పార్టీ అడ్‌హాక్ కమిటీ సభ్యులు జనగాం నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎదులాపూర్ గ్రామపంచాయతీలో కల్లూరి హనుమంత్ రావు ప్రమాణ స్వీకారం!

### ముఖ్య అతిథులుగా మాజీఎంపీపీ కల్లూరి హరికృష్ణ!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ఎదులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులను ఎలక్షన్ ఆఫీసర్ పెంటయ్య గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథులుగా శివంపేట మండల తాజా మాజీ ఎంపీపీ కల్లూరు శివంపేట మండల తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ హాజరైనారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలుపుతూ షాలోతో ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంతరావు మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి భేద భావాలు చూపకుండా అందరితో మమేకమై ఏదుల్లాపూర్ గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో ఎదులాపూర్ గ్రామస్తులు మరియు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు .

# అభివృద్ధి విషయంలో వెనుకడుగువేయను

### కార్పొరేటర్: కంది శైలజ శ్రీకాంత్



**అక్షరవిజేత సికింద్రాబాద్ :** అభివృద్ధి విషయంలో వెనకడుగువేయమని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని లలిత నగర్ లో నూతనంగా నిర్మించిన వాటర్ లైన్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు

# నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన

### కమలా బాయ్.






**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలలోబెక్కెం గ్రామ పంచాయతీ ప్రజల ఆశీర్వాదంతో నూతన సర్పంచుగా ప్రమాణస్వీకారం చేసిన బెక్కెం సర్పంచ్ గా కమలా బాయ్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఉప సర్పంచ్ జి శివుడు కు,వార్డు మెంబర్లకు, అందరికీ అభినందనలను తెలియజేస్తూ మీ అందరూ ప్రజా తీర్పును గౌరవిస్తూ గ్రామ అభివృద్ధి చెందడం కోసం మీ అందరి సహాయ సహకారాలు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామంలో ప్రజలు కోరిన ,సమస్యల పరిష్కారం కోసం గ్రామం అభివృద్ధి కోసం నిర్వహించే ప్రజా ఉద్యమాల్లో తోడుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ గోపాల్ , వార్డ్ మెంబర్లు ,గ్రామ నాయకులు , కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన

### కొత్త వెంకటరెడ్డి.





**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలలోగూడెం గ్రామ పంచాయతీ ప్రజల ఆశీర్వాదంతో నూతన సర్పంచుగా ప్రమాణస్వీకారం చేసిన గూడెం సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఉప సర్పంచ్ సింగోటం శోభ కు,వార్డు మెంబర్లకు, అందరికీ అభినందనలను తెలియజేస్తూ మీ అందరూ ప్రజా తీర్పును గౌరవిస్తూ గ్రామ అభివృద్ధి చెందడం కోసం మీ అందరి సహాయ సహకారాలు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామంలో ప్రజలు కోరిన ,సమస్యల పరిష్కారం కోసం గ్రామం అభివృద్ధి కోసం నిర్వహించే ప్రజా ఉద్యమాల్లో తోడుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ విక్రమ్ యాదవ్ , వార్డ్ మెంబర్లు ,గ్రామ నాయకులు , కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యం

### ఎన్కేపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన దయాకర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధి ముఖ్యమని ఎన్కెపల్లి గ్రామ సర్పంచ్ దయాకర్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ సర్పంచ్ గా దయాకర్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పండ్లు, వీధి దీపాలు, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తానని స్పష్టం చేశారు. రాజకీయాలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని, గ్రామ అభివృద్ధిలో ప్రజల సహకారం చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, రవి, చందర్, తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ గ్రామపంచాయతీ అభివృద్ధి నా లక్ష్యం..





నూతన సర్పంచ్ ఎస్ .వెంకటేష్ మహారాజ్

సన్మానించిన ఎమ్మెల్యే, పలువురు ప్రజా ప్రతినిధులు

**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ గ్రామపంచాయతీ నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా ప్రథమ కర్తవ్యం అని నూతన గ్రామ సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్ అన్నారు. సోమవారం బషీరాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతన పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన ఎస్ వెంకటేష్ మహారాజ్, ఉపసర్పంచ్ ఎండి రజాక్, మరియు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ వెంకటేష్ మహారాజ్ మాట్లాడుతూ.. బషీరాబాద్ మండలంలోనే పెద్ద గ్రామ పంచాయతీ అయినా బషీరాబాద్ గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. అందరితో కలిసి ఎమ్మెల్యే మంత్రుల సహకారంతో గ్రామానికి వచ్చే నిధులతో ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇందుకు గ్రామ పెద్దలు గ్రామస్తులు సహకరించాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గం కు పలువురు ప్రజాప్రతినిధులు , గ్రామ పెద్దలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజన్న పవన్ ఠాగూర్ రాము నాయక్ సిద్ధార్థ (బబ్లు)మునీర్ ఫేక్ ఎండి మస్తాన్ విశ్వనాథ్ జగన్నాథరావు రవి ప్రసాద్ వార్డు సభ్యులు యువకులు మహిళలు ఉత్సాహంతో పాల్గొన్నారు

# నేటికీ అద్వాన పరిస్థితులలో దాయరకుంట చెరువు






ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని అధికారులు..

దయరాకుంట చెరువు నాగవరం చరిత్ర నుండి నేటి దుస్థితి వరకు..

**అక్షర విజేత కీసర నాగారంలి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలోని నాగవరం గ్రామ చరిత్రను మాట్లాడుకుంటే, దయరాకుంట చెరువు పేరు చెప్పకుండా ముందుకు వెళ్లడం సాధ్యం కాదు. తాతల కాలం నుండి నాగవరం ప్రజల జీవనాధారంగా నిలిచిన ఈ చెరువు ఒకప్పుడు తాగునీరు, సాగునీరు అందించి గ్రామాన్ని పోషించింది. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా నీరు అందించిన ఈ చెరువు, మహిళల చేత పూజలు అందుకున్న పవిత్ర స్థలం. రైతులు వ్యవసాయం చేసి పంటలు పండించుకొని అన్నం పెట్టిన జీవనదాతగా నిలిచింది.కాలక్రమేణా నాగవరం గ్రామం మున్సిపాలిటీగా అభివృద్ధి చెందింది. వివిధ గ్రామాలు, పట్టణాలు, జిల్లాల నుండి ప్రజలు వచ్చి ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పరుచుకున్నారు. కానీ ఈ అభివృద్ధి దశలో దయరాకుంట చెరువు సంరక్షణకు నోచుకోలేదు. ఒకప్పుడు దాదాపు 7 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న చెరువు, నేడు కేవలం 3 నుండి 4 ఎకరాలకు మాత్రమే పరిమితమైంది. మిగిలిన విస్తీర్ణం అక్రమ కబ్జాల వల్ల కనుమరుగైంది.ప్రస్తుతం దయరాకుంట చెరువు స్థితి మరింత దయనీయంగా మారింది. శుద్ధి చేయని మురికి నీరు చెరువులో చేరడం వల్ల అది మంచి నీటి వనరుగా కాకుండా మురికి నీటి చెరువుగా మారింది. చెరువు చుట్టూ నివాసాలు పెరగడంతో దోమలు, దుర్వాసన, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. నాగవరం నడి బొడ్డున ఉన్న ఈ చెరువు ప్రజలకు ఆహ్లాదం ఇవ్వాల్సిన చోట, భయాందోళనలకు కారణంగా మారింది. ఈ పరిస్థితిపై గత మూడు నుండి నాలుగు సంవత్సరాలుగా మున్సిపాలిటీకి పలు మార్లు ఫిర్యాదులు చేయడం జరిగింది. ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియా ద్వారా ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. చెరువు కబ్జాలపై నిరంతరంగా ప్రశ్నలు లేవనెత్తినా, పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించలేదు.ఇటీవల మున్సిపాలిటీ అధికారులు దయరాకుంట చెరువు సుందరీకరణకు మూడు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ప్రకటించారు. కానీ ఆ ప్రకటనకు ఆరు నెలలు గడిచినా, పనులు ప్రారంభం కాకపోవడం ప్రజల్లో అనుమానాలు, అసంతృప్తిని పెంచుతోంది.దయరాకుంట చెరువు కేవలం ఒక నీటి వనరు మాత్రమే కాదు. అది నాగవరం సంస్కృతి, సంప్రదాయం, పర్యావరణం, భవిష్యత్తు తరాల హక్కు. ఈ చెరువును పునరుద్ధరించి మంచి నీటి చెరువుగా తీర్చిదిద్దడం, బతుకమ్మ సంబరాలకు అనువైన పవిత్ర స్థలంగా అభివృద్ధి చేయడం, మినీ ట్యాంక్ బండ్ తరహాలో ప్రజలకు ఆహ్లాదం ఇచ్చేలా మార్చడం అత్యవసరం.దయరాకుంట చెరువు పునరుద్ధరణ ఒక అభిలాష కాదు అది నాగవరం ప్రజల హక్కు. ఈ చెరువు తిరిగి జీవం పోసుకునే వరకు ప్రజల ప్రశ్నలు, ప్రజా పోరాటాలు ఆగకూడదు. అభివృద్ధి అంటే కబ్జా కాదు సంరక్షణ అనే భావనను పాలకులు గుర్తించాల్సిన సమయం వచ్చింది.

# అయ్యవారిపల్లికి అండగా ఉంటా

సర్పంచ్ జి గోపాల్ రెడ్డి స్పష్టికరణ

సర్పంచుగా ప్రమాణస్వీకారం.

ఉప సర్పంచ్ తో సహా మరో 8 మంది వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం.

ప్రమాణ స్వీకారం చేయించిన అధికారి ఆనంద్ సింగ్.



**అక్షర విజేత షాద్నగర్ :** అయ్యవారిపల్లి గ్రామ ప్రజలకు ఎల్లవేళల అండగా నిలబడతానని గ్రామ నూతన సర్పంచ్ జి గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో సర్పంచ్ గోపాల్ రెడ్డి చేత డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ప్రమాణస్వీకారం చేయించారు. అదేవిధంగా అయ్యవారిపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా చీమల మల్లేష్, వార్డు సభ్యులుగా ఏదిర మంజుల రెడ్డి, ముష్టి సుజాత, కమ్మెర పేట జయమ్మ, యాదయ్య, పిట్టల బాలరాజ్, కటిక శంకర్, పీడెం శ్వేత తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ప్రజలు అన్ని పార్టీలకు అతీతంగా నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అయ్యవారిపల్లి గ్రామంలో ఎన్నికలు లేకుండా ఎంతో నమ్మకంతో తనపై గురుదరమైన బాధ్యత పెడుతూ ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అయ్యవారిపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారని బ్రిడ్జి నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రజలు తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా నిబద్ధతగా నిజాయితీగా గ్రామ పరిపాలన సాగిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భరత్ సింహారెడ్డి అంజన్ రెడ్డి మోహన్ రెడ్డి పిడెం లక్ష్మయ్య లంకల నరసింహారెడ్డి లంకల గోపాల్ రెడ్డి కక్కునూరు సుదర్శన్ రెడ్డి కమ్మరిపట్ట సీనయ్య కమ్మరిపట్ట రవీందర్ గాలి నరసింహులు రుస్తు నరసింహులు చంద్రశేఖర్ పిడం రాజ్కుమార్ పిడెం లింగమయ్య పిడెం చంద్రమౌళి పిడెం ప్రసాద్ పిడెం ప్రసాద్ కమ్మరిపట్ట బావయ్య గంగాపురం యాదిరెడ్డి ముష్టి నర్సింలు, పురుషోత్తం రెడ్డి, గాలి చంద్రకాంత్, కమ్మరపట్ట వెంకటయ్య తదితరులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..

# అభివృద్ధిలో దూసుకెళ్ళండి

కొందుర్గు మండలంలో సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన "కేకే"

ఉమ్మడి కొందుర్గ్ మండలంలో కేకే కృష్ణ పర్యటన.

నూతన సర్పంచులకు జ్ఞాపికలు అందజేసిన కేకే.

**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పనుల్లో ముందుండి నడిపే శంకరుడు ఒకరైతే.. అభివృద్ధి కార్యోన్ముఖులకు అండగా నిలబడేది కృష్ణయ్య.. ఒకరు అభివృద్ధి చేపడితే మరొకరు అండగా నిలబడి ప్రోత్సహించే తత్వం.. వెరసి కొందుర్గు ఉమ్మడి మండలంలో నూతన సర్పంచులకు ఎంతో ప్రోత్సాహం అందిస్తూ వారి సంతోషంలో భాగస్వామిగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. గ్రామపంచాయతీల నూతన పాలకవర్గాలు కొలువుదీరిన వేళ కృష్ణ అందరు సర్పంచులను ఎంతో అభిమానం గా కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి జ్ఞాపికలు అందజేశారు. గురుతరమైన బాధ్యతతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన రథసారథులు మీరేనని గుర్తు చేస్తూ వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అండదండలు పుష్కలంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. సామాజిక కోణంలో తన వంతు కృషిగా ఏ గ్రామంలో ఎప్పుడైనా సరే తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారికి అభయం ఇచ్చారు.

**సర్పంచులకు శుభాకాంక్షలు..**

కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ తదితర మిత్ర బృందం సోమవారం కొందుర్గు ఉమ్మడి మండలంలో పర్యటించారు. చౌదరి గూడ, కొందుర్గు మండలాల్లోని తంగేళ్లపల్లి సర్పంచ్ చందన గోవర్ధన్, జాకారం సర్పంచ్ జాకారం శేఖర్, ఆగిరాల సర్పంచ్ శేఖర్ రెడ్డి, వెక్కిరాల సర్పంచ్ మోతుకూరి యాదమ్మ, గంగన్నగూడెం సర్పంచ్ విక్రం రెడ్డి, తుపల్లి సర్పంచ్ రామచంద్ర, పీర్జాపురం సర్పంచ్ నరసింహ, గణపురం సర్పంచ్ పావని శివ, రావిరాల సర్పంచ్ తదితరులను ప్రత్యేకంగా కలుసుకొని ప్రమాణ స్వీకారం సందర్భంగా వారికి శుభాభినందనలు తెలియజేస్తూ వారికి జ్ఞాపికలు అందజేశారు. నిన్న కొత్త సర్పంచ్ల కోసం ఉమ్మడి మండలంలో 30కి పైగా విలువైన ప్రత్యేక కుర్చీలను అందజేసిన కృష్ణ సర్పంచుల పట్ల గ్రామ పరిపాలన పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకోగా నేడు సర్పంచులను కలిసి వారిని ప్రోత్సహిస్తూ జ్ఞాపికలు అందజేయడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, కేకే కృష్ణ మిత్ర బృందం అక్రమ్, వీర్లపల్లి సాజిద్, గుట్ట రాజు తదితరులు ఉన్నారు..





# నేడే ఉచిత మెగా హెల్త్ వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

మాజీ సర్పంచ్ గురు ప్రసాద్

**అక్షర విజేత దేవరకద్ర : -** మెగా హెల్త్ వైద్య శిబిరం సద్వినియం చేసుకోవాలని మాజీ సర్పంచ్ గురు ప్రసాద్ తెలిపారు. గురువారం దేవరకద్ర మండల పరిధిలోని గద్దె గూడెం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ హేమలత కుమారుడు డాక్టర్ మురళీకృష్ణ సహకారంతో గద్దె గూడెం గ్రామంలో మంగళవారం 23వ తేదీన మెగా హెల్త్ క్యాంప్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ గురుప్రసాద్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వైద్యుల చేత ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల పెద్దలు తమ గ్రామాలలోని ప్రజలను వైద్య శిబిరంలో పాల్గొనే విధంగా సహకరించాలని మాజీ సర్పంచ్ గురు ప్రసాద్ కోరారు.

# అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ సిండికేట్ బ్యాంక్ కాలనీలో ఎలకంటి సత్యమూర్తి అల్లుడు, మనవడు శివప్రసాద్, సాయి రోహిత్ స్వాముల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై, అయ్యప్ప స్వామి అభిషేకంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేల్లి శ్రీనివాస్, గడ్డం నర్సింగరావు, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో వెజిటబుల్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్, మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, వెజిటబుల్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శరత్, సంతోష్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జంగు బాయి ఉత్సవాలను రావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన దేవస్థాన కమిటీ సభ్యులు




**అక్షర విజేత,ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** అదిలాబాద్ జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్ ఐ పీ ఎస్ కి జంగు బాయి దేవస్థానం కమిటీ సభ్యులు ఎస్ పి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, జంగుబాయి ఉత్సవాలకు రావాల్సిందిగా, ఆహ్వాన పత్రిక అందించి, ఆహ్వానించడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్ పి కూడా సానుకూలంగా స్పందించి, ఖచ్చితంగా నేను జంగు బాయి దేవస్థానాన్ని సందర్శించి జంగు బాయి ఆశీస్సులు తీసుకుంటానని, జంగు బాయి దేవస్థానానికి రావడం, నాకు కూడా చాలా ఇష్టం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగు బాయి దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీనియర్ సిటిజన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్‌రెడ్డి..





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్‌ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కణ అదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ తో అనేక అంశాలపై మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ కు చేపట్టాల్సిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనుల విషయాన్ని పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. వారికి అన్ని రకాల సమస్యలను సకాలంలోనే పరిష్కారం చేయనున్నట్టుగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్ ,షేర్ నరసింహ రెడ్డి ,నారాయణ గౌడ్ ,పాపి రెడ్డి ,మోరే అంజి రెడ్డి ,మందుముల అంజి రెడ్డి ,వీరేశం గుప్తా,లింగా రెడ్డి, సిహెచ్ పురుషోత్తం రెడ్డి గారు,వెంకటేశం,పి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య బిర్లా నుంచి సూపర్ టర్మ్ ప్లాన్.. అద్భుతమైన బెనిఫిట్స్..!

హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ప్లాన్.. భారతదేశపు విభిన్న ఆర్థిక సేవల దిగ్గజం ఆదిత్య బిర్లా క్యాపిటల్లో భాగమైన ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సరికొత్త ఏబీఎస్ఎల్ఐ సూపర్ టర్మ్ ప్లాన్‌ను ఆవిష్కరించింది. నిర్దిష్ట లక్ష్య ఆధారిత ఆర్థిక భద్రతను అందించడమే కాకుండా, అంతర్గతంగా హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను కూడా అందించేలా ఈ 'ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్' రూపొందించింది. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ, పాలసీదారుల సంక్షేమానికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

**సూపర్ టర్మ్ ప్లాన్ అందించే మూడు రకాల కవరేజీ ఆప్షన్లు:** లెవెల్ కవర్ ఇది పాలసీ టర్మ్ అంతటా స్థిరంగా నిర్దిష్ట సమ్ అష్యూర్డ్‌ను అందిస్తుంది. పాలసీదారు మరణానంతరం ఈ మొత్తం ఒకేసారి, లేదా నెలవారీ ఆదాయం రూపంలో, లేదా ఈ రెండింటిని చెల్లిస్తుంది. పెరిగే కవరేజీ దీని ప్రకారం కాలక్రమేణా కవరేజీ పెరుగుతుంది. ఏటా సమ్ అష్యూర్డ్ 5 శాతం చొప్పున (సాధారణ వడ్డీ) పెరుగుతుంది. రిటర్న్ ఆఫ్ ప్రీమియంతో లెవెల్ కవర్: పాలసీ మెచ్యూర్ అయ్యేంత వరకు పాలసీదారు జీవించి ఉన్న పక్షంలో డెత్ బెనిఫిట్‌తో పాటు కట్టిన మొత్తం ప్రీమియంలు 100 శాతం వాపసు ఉంటుంది.




**ప్రయోజనాలు:** సమగ్ర ఆరోగ్య నిర్వహణ: పటిష్టమైన లైఫ్ ప్రొటెక్షన్‌తో పాటు పాలసీ టర్మ్ అంతటా హెల్త్ మేనేజ్‌మెంట్ సర్వీసులు అందించేలా ఈ ప్లాన్ రూపొందించింది. తద్వారా పాలసీదారులు తమ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పిస్తూనే, తమ ఆరోగ్యాన్ని కూడా పర్యవేక్షించుకుంటూ, సంరక్షించుకునేందుకు వీలవుతుంది.

**ఎన్‌హాన్స్‌డ్ లైఫ్ స్టేజ్ ప్రొటెక్షన్:** జీవితకాలంలో వివాహం, పిల్లలు పుట్టడం లేదా గృహ రుణం వంటి సందర్భాలను బట్టి సమ్ అష్యూర్డ్‌ను పెంచుకునేందుకు ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఈ ఆప్షన్‌ను ప్రారంభంలోనే ఎంచుకోవాలి. నిర్దేశిత అర్హతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

**తక్షణ క్లెయిమ్ చెల్లింపు:** సూపర్ టర్మ్ ప్లాన్ 'ఇన్‌స్టంట్ పేమెంట్ ఆన్ క్లెయిమ్ ఇంటిమేషన్' సదుపాయాన్ని అందిస్తుంది. దీని ద్వారా క్లెయిమ్ నమోదైన ఒక పని దినంలోగా నిర్దిష్ట మొత్తం చెల్లించబడుతుంది.

**డెత్ బెనిఫిట్స్:** పాలసీదారులు ప్రారంభంలోనే మూడు పే-అవుట్ ఆప్షన్లు అంటే ఏకమొత్తం, నెలవారీగా సమాన స్థాయిలో ఆదాయం, లేదా ఈ రెండింటి (ఇన్‌కం ప్లస్ లంప్సమ్)ను ఎంచుకోవచ్చు.

**వాయిదాలలో ప్రయోజనాలు:** అదనంగా స్టాజర్డ్ డెత్ బెనిఫిట్ ఆప్షన్‌తో నామినీ ఐదేళ్ల వ్యవధిలో బెనిఫిట్స్‌ను నెలవారీ వాయిదాల రూపంలో కూడా పొందవచ్చు.

**ఇన్‌కం బెనిఫిట్ కమ్యుటేషన్:** ఈ ప్లాన్‌లో కమ్యుటేషన్ ఆఫ్ ఇన్‌కం బెనిఫిట్ కూడా ఉంది. ఇన్‌కం బెనిఫిట్ అందుకునే వ్యవధిలో ఎప్పుడైనా సరే నెలవారీ ఆదాయ చెల్లింపులను ఏకమొత్తం కింద మార్చుకునేందుకు నామినీకి వెసులుబాటు ఉంటుంది. ఈ ప్లాన్ గురించి ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎండీ అండ్ సీఈవో మిస్టర్. కమలేష్ రావు మాట్లాడుతూ.. దీర్ఘకాలిక భద్రత, నిశ్చింతను కలిగించే బీమా పథకాలతో వ్యక్తులు, కుటుంబాలకు సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉన్నారు. సరళతరమైన కవరేజీ, పూర్తి స్థాయిలో హెల్త్ మేనేజ్‌మెంట్ సేవలు, క్రిటికల్ ఇల్‌నెస్, వైకల్యం సహా జీవితపు అనిశ్చితుల నుంచి కూడా భద్రతను అందించేలా సూపర్ టర్మ్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు.

# కోట్లాది మంది సభ్యులను హెచ్చరించిన ఈపీఎఫ్‌వో.. ఎందుకో తెలుసా




పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.. (ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) తన సభ్యులను థర్డ్ పార్టీ ఏజెంట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఖాతాకు సంబంధించిన చాలా ముఖ్యమైన, ప్రైవసీ సమాచారాన్ని మరే ఇతర వ్యక్తితోనూ పంచుకోవాల్సిన అవసరం లేదని సూచించింది. దీని వల్ల ఎలాంటి ప్రమాదం, మోసాన్ని నివారించవచ్చని తెలిపింది. తమ పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన సేవల కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని ఈపీఎఫ్‌వో ??సభ్యులకు సూచించింది. ఈపీఎఫ్‌వో ??తన అన్ని పార్టీలకు సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా చేయడానికి అనేక మెరుగుదలలు చేసిందని కార్మిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. లో వివిధ ప్రైవేట్, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు లేదా మాజీ ఉద్యోగులు 7 కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈపీఎఫ్‌వో ప్రకటన ప్రకారం.. అనేక సైబర్ కేఫ్ ఆపరేటర్లు లేదా ఫిన్‌టెక్ కంపెనీలు అధికారికంగా పూర్తిగా ఉచిత సేవలకు సభ్యుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. చాలా సందర్భాలలో ఈ ఆపరేటర్లు ఆన్‌లైన్ ఫిర్యాదు ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగిస్తారు. దీనిని ఏ సభ్యుడు అయినా ఉచితంగా ఉపయోగించవచ్చు. ఈపీఎఫ్‌వో సంబంధిత సేవల కోసం థర్డ్ పార్టీ కంపెనీలు లేదా ఏజెంట్లను సందర్శించడం లేదా సంప్రదించకుండా సంబంధిత వారిని హెచ్చరిస్తున్నట్లు పేర్కొంది. ఎందుకంటే ఇది వారి ఆర్థిక డేటాను బహిరంగపరచవచ్చు. అలాగే, సంస్థలకు అధికారం ఇవ్వదు. క్లెయిమ్ దాఖలు, బదిలీలు, కేవైసీ అప్‌డేట్, ఫిర్యాదుల ప్రక్రియతో సహా అన్ని ఈపీఎఫ్‌వో సేవలు పూర్తిగా ఉచితం. సులభంగా అందుబాటులో ఉండే ఈ సేవల కోసం థర్డ్‌పార్టీ ఏజెంట్లకు లేదా సైబర్ కేఫ్‌లకు ఎటువంటి రుసుము చెల్లించవద్దని సభ్యులను ఈపీఎఫ్‌వో కోరింది. సహాయం కోసం, సభ్యులు అధికారిక వెబ్‌సైట్ లో జాబితా చేయబడిన ప్రాంతీయ కార్యాలయాలలో ఈపీఎఫ్‌వో హెల్ప్‌లైన్‌లు లేదా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లను లను కూడా సంప్రదించవచ్చని తెలిపింది. కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం.. బలమైన ఫిర్యాదు, పర్యవేక్షణ, పరిష్కార వ్యవస్థను కలిగి ఉంది. దీనిలో సభ్యుల ఫిర్యాదులను (సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) లేదా (గ్రీవెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసి, వాటిని సకాలంలో పరిష్కరించే వరకు పర్యవేక్షిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలోలో మొత్తం 16,01,202 ఫిర్యాదులు మరియు లో 1,74,328 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో 98 శాతం ఫిర్యాదులను కాలపరిమితిలోపు పరిష్కరించారు.

# కేంద్రం కీలక నిర్ణయం.. కొత్త ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు

దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. వేడి ప్రాంతాలలో.. ఎయిర్ కండిషనర్లు చాలా విద్యుత్తును వినియోగిస్తాయి. వేడి ప్రాంతాలలో ప్రజలు తమని 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు సెట్ చేసుకోవచ్చు. చల్లని ప్రాంతాలలో ప్రజలు తమ ని 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువకు సెట్ చేసుకోవచ్చు. దీనివల్ల విద్యుత్ ఆదా అవుతుంది. సాధారణంగా 23-24 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఒక వ్యక్తికి అనుకూలంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎయిర్ కండిషనింగ్ నిబంధనలను రూపొందించాలని యోచిస్తోంది. దేశవ్యాప్తంగా త్వరలో కొత్త ఏసీ నిబంధనలు అమలు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు. నివేదికల ప్రకారం, ఎయిర్ కండిషనర్లు 20-28 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే అందించగలవు. అంటే నుండి కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెల్సియస్, గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్. మీరు 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతను పొందలేరు. అదేవిధంగా మీరు 28 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతను పెంచలేరు. కేంద్ర ప్రభుత్వం అలాంటి నియమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.



**కొన్ని దేశాలు ఇలాంటి నియమాలు:** అమెరికా, స్పెయిన్, జపాన్, సింగపూర్, ఆస్ట్రేలియా మొదలైన కొన్ని దేశాలలో ఎయిర్ కండిషనింగ్ నిబంధనలు అమలులో ఉన్నాయి. జపాన్‌లో ప్రభుత్వ భవనాలు 28 డిగ్రీల సెల్సియస్‌గా ప్రమాణీకరించారు. అమెరికాలో ఇళ్లలో ఏసీ ఉష్ణోగ్రతలను 26 డిగ్రీల సెల్సియస్‌గా సెట్ చేయాలని సిఫార్సు చేయబడింది. అయితే ఇది తప్పనిసరి కాదు. సింగపూర్, ఆస్ట్రేలియాలలో ఏసీని 24 నుండి 26 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని మార్గదర్శకం. స్పెయిన్‌లో కొంత ఆసక్తికరమైన నియమం ఉంది. ఇక్కడ వేసవిలో ఏసీ ఉష్ణోగ్రతను 27 డిగ్రీల కంటే తక్కువగా సెట్ చేయకూడదు. శీతాకాలంలో ఏసీ ఉష్ణోగ్రత 19 డిగ్రీల కంటే ఎక్కువగా ఉండకూడదు.

**ఎంత విద్యుత్తు ఆదా అవుతుంది?**

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రకారం.. ఏసీ ఉష్ణోగ్రతను 20-24 డిగ్రీల సెల్సియస్‌కు సెట్ చేయడం వల్ల 26 శాతం విద్యుత్ ఆదా చేయవచ్చు. ఉష్ణోగ్రత పెరిగిన ప్రతి డిగ్రీకి విద్యుత్ పొదుపు 6 శాతం పెరుగుతుందని చెబుతున్నారు.

# ప్రణాళికతో మెరుగదల సాధ్యం.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడం చాలా సింపుల్

ఆర్థిక నిర్ణయాలు చిన్నవైనా, పెద్దవైనా తరచూ ఒక కీలకమైన అంశం మీద ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. అయితే బ్యాంకులు ఇటీవల క్రెడిట్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రెడిట్ స్కోర్ మెరుగుదల నిపుణులు చెప్పే టిప్స్‌ను ఓ సారి తెలుసుకుందాం. ఒక వ్యక్తి డబ్బు నిర్వహణ, క్రెడిట్ నిర్వహణ, ఖర్చు తనిఖీ వంటి అంశాలపై ఆధారపడి క్రెడిట్ స్కోర్ ఉంటుంది. అయితే క్రెడిట్ స్కోర్‌పై ప్రజలకు అవగాహన పెరుగుతున్నా కొన్ని తప్పుల వల్ల స్కోర్ గణనీయంగా పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్ స్కోరు అనేది కేవలం ఒక సంఖ్య కాదని, రుణగ్రహీత క్రెడిట్ ప్రవర్తన, తిరిగి చెల్లించే అలవాట్లతో పాటు మొత్తం ఆర్థిక విశ్వసనీయతను సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు ఆర్థిక విశ్వసనీయతకు ఒక స్నాప్‌షాట్‌ను అందిస్తున్నప్పటికీ అవి మీరు ఆర్థికంగా అప్రమత్తంగా ఉండటానికి, మీ స్టేటస్ గురించి తెలుసుకోవడంలో సహాయపడే సాధనంగా కూడా పనిచేస్తాయి. క్రెడిట్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభం మాత్రమే, ఆ జ్ఞానం రోజువారీ ఆర్థిక నిర్ణయాలలో ఎలా వర్తింపజేయాలనే విషయం చాలా మందికి తెలియదు. కొత్త క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను అంచనా వేయడం, రుణం కోసం ప్రణాళిక వేయడం లేదా నెలవారీ ఖర్చులను నిర్వహించడం వంటి వాటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బలమైన క్రెడిట్ ప్రొఫైల్, ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్ స్థిరమైన క్రెడిట్ క్రమశిక్షణ ద్వారా నిర్మితమవుతాయి. సకాలంలో, పూర్తిగా బకాయిలను చెల్లించడం అనేది ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించాలని సూచిస్తున్నారు. అలాగే సకాలంలో చెల్లింపులు రుణదాతలకు విశ్వసనీయతను సూచిస్తాయి. భవిష్యత్తులో మెరుగైన క్రెడిట్ సౌకర్యాలకు మార్గం సుగమం చేస్తాయి.




క్రెడిట్ స్కోర్ ఎడ్యుకేషన్ కూడా చురుకైన క్రెడిట్ నిర్వహణను ప్రోత్సహిస్తుంది. క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా వ్యత్యాసాలను గుర్తించవచ్చు. అలాగే వారి పురోగతిని ట్రాక్ చేయవచ్చు. దేశవ్యాప్తంగా క్రెడిట్ యాక్సెస్ విస్తరిస్తున్నందున ఆర్థిక అవగాహనను బలోపేతం చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యత కూడా పెరుగుతుంది. దీనికి ప్రతిస్పందనగా, క్రెడిట్ బ్యూరోలు, రుణదాతలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఆర్థిక సమాచారాన్ని సరళీకృతం చేయడానికి, బాధ్యతాయుతమైన రుణాలను ప్రోత్సహించడానికి మరియు క్రెడిట్ నివేదికలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నాయి.

## 5వ వార్డు సభ్యురాలిగా మైలారం శ్రీదేవి దయానంద్ ప్రమాణ స్వీకారం

వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా,

మైలారం శ్రీదేవి దయానంద్,



**అక్షర విజేత షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామ పంచాయతీలో 5వ వార్డు సభ్యురాలిగా మైలారం శ్రీదేవి దయానంద్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం మైలారం శ్రీదేవి దయానంద్ మాట్లాడుతూ,5వ వార్డు ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని మౌలిక సదుపాయాల కల్పన రహదారులు తాగునీరు పారిశుధ్యం విద్యుత్ పేదల సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు గ్రామ అభివృద్ధిలో సర్పంచ్,ఉప సర్పంచ్ ఇతర వార్డు సభ్యులతో సమన్వయంగా పనిచేస్తూ 5వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తానని పేర్కొన్నారు.ప్రజల సహకారం సూచనలతో ముందుకు సాగుతానని ఆమె స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు రాజకీయ నాయకులు మహిళా సంఘాల సభ్యులు, యువత పాల్గొనిన్నా రు.

## పాలకులుగా కాకుండా గ్రామ సేవకులుగా పనిచేయాలి

ప్రతి సర్పంచ్ అభివృద్ధికి సహకరిస్తా

నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**అక్షర విజేత దేవరకద్ర : -** గ్రామపంచాయతీలో ఎన్నుకోబడిన గ్రామాల సర్పంచులు గ్రామ పాలకులు గా కాకుండా గ్రామ సేవకులుగా పనిచేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. సోమవారము దేవరకద్ర నియోజకవర్గం లోని కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో సర్పంచ్ శృతి అరవింద్ కుమార్ రెడ్డి ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామాల సర్పంచులు పాలకులుగా కాకుండా గ్రామ సేవకులుగా పనిచేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, వివిధ పార్టీల సానుభూతిపరులు బలపరిచిన అభ్యర్థులు గ్రామాలలో సర్పంచులు గా ఎన్నుకున్నప్పటికీ గ్రామ ప్రజల తీర్పు మేరకు ప్రతి గ్రామా అభివృద్ధికి ఎమ్మెల్యేగా సార్ జిఎంఆర్ సహకరిస్తారని ఈ సందర్భంగా జిఎంఆర్ గుర్తు చేశారు. గ్రామాలలో సర్పంచులు ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్, పెద్దలు ఒకరికొకరు సహకారం తీసుకొని గ్రామస్తుల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పేరూరు, పుట్టపల్లి, ముచ్చింతల, ఏన్కంపల్లి, వెంకటగిరి, దాసరపల్లి, అమలాపూర్ రాజోలి, అప్పంపల్లి, ఇరియా నాయక్ తాండ, తదితర గ్రామాల సర్పంచ్లను ఎమ్మెల్యే జిఎంఆర్ షాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయా రామల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంజు రెడ్డి సైన్యం ప్రమాణ స్వీకారం మహోత్సవం





**అక్షరవిజేత,జోగులాంబ గద్వాల్ ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఉప్పేరు గ్రామంలో నూతనంగా గెలుపు పొందిన వార్డ్ నెంబర్లు ప్రమాణ స్వీకారం మహోత్సవం అట్టహాసంగా జరిగింది అంజు రెడ్డి బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థులు 6 సభ్యులు గెలుపొందిన జరిగింది అందరూ వార్డ్ నెంబర్లు ఇండిపెండెంట్ లు గెలుపొందారు.పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులని ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది 1వార్డ్ నెంబర్ శంకరమ్మ 2 వార్డ్ నెంబర్ రామాంజనేయులు 3 వార్డ్ నెంబర్ సరిత 6 వార్డ్ నెంబర్ రంగమ్మ 10 వార్డ్ నెంబర్ మాసూంజి 12 రెహనా బేగం గ్రామ పెద్దలు కార్యకర్తలు చాలా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com